# మంత్రి కనుసన్నల్లో చిత్తూరు



**అధిష్టానం వద్ద ఆయన చెప్పిందే శాసనం...ఇంఛార్జీలు విషయం లో పెద్దిరెడ్డి దే పైచేయి**

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**

రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున అభ్యర్థులను మార్చే విషయం లో అడుగు ముందుకు వేసి పైచేయి గా నిలిచారు.. ఇప్పటికే చాలా మంది అభ్యర్థులను మార్చి గట్టి సంకేతాలు పంపారు.అయితే కొందరి విషయంలో మినహాయింపు ఇవ్వడం పార్టీలో అంతర్గత చర్చ నడుస్తోంది. ముఖ్యంగా రెడ్డి సామాజిక వర్గం విషయంలో జగన్ ఈ మార్పునకు అంతగా మొగ్గు చూపకపోవడం విశేషం. రాయలసీమలో 52 నియోజకవర్గాల్లో సీట్ల కేటాయింపు విషయంలో.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాటే చెల్లుబాటు అయిందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.ప్రస్తుతం పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి తాడేపల్లి ట్రస్టీ కమిటీలో కీలకంగా వ్యవహరించారు. అభ్యర్థుల ఎంపికలో సజ్జల రామకృష్ణారెడ్డి తో కలిసి కీలక భూమిక వహిస్తున్నారు. ఇప్పటికే పెద్దిరెడ్డి కుటుంబంలో నలుగురు పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు.. రిజర్వుడు నియోజకవర్గాల్లో తమ చెప్పు చేతల్లో ఉన్న నేతలను పోటీ చేయిస్తున్నారు.

మిగతా 2లో

17 సూర్య
చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా
మంగళవారం | 06 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

కాణిపాక అభివృద్ధి...

# "అదిరింది పెద్దన్న"






**ఊహలకందని రీతిలో రూ, వందకోట్లతో ఆలయ అభివృద్ధి**

**చైర్మన్, ఈవో ప్రత్యేక దృష్టి పై భక్తుల అభినందనలు**

**మాస్టర్ ప్లాన్ లోను మహాదివ్య క్షేత్రంగా వరసిద్దుని ఆలయం**

ఆయన అధికార వైసిపి పార్టీలో పలువురికి పెద్దన్న. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ ఆదేశాలను బాహుబలి సినిమాలో కట్టప్పలా పాటిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగానే మహా పుణ్యక్షేత్రంగా గుర్తింపు ఉన్న కాణిపాక వరసిద్ధి వినాయక దేవాలయ అభివృద్ధి అదరహో పెద్దన్న అనేలా తన వంతు సహాయ సహకారాలు అందించిన ఫలితమే ఆ దేవాలయ చైర్మన్, ఈవోలు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అద్భుతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేశారు.

**ఐరాల... మేజర్‌న్యూస్**

మిగతా 2 లో







థామస్‌కు సీటు

# గల్లంతేన...





- టిడిపి జనసేన పార్టీలో జనసేన అభ్యర్థికి ఖరారు చేసే అవకాశం
- గంగాధర్ నెల్లూరులో అందుబాటులో ఉండాలని పెద్ద ఎత్తున చర్చ ఓటమిని ఎదుర్కోవాలంటే
- పార్టీ అభ్యర్థిని మార్చే లక్ష్యంగా చంద్రబాబు అడుగులు

**గాంధీ టిడిపిలో చేరిక ఆయనకే సీటు ?**



**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**

థామస్ సీటు గల్లంతయ్యేలా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు పావులు కదుపుతున్నారు. గంగాధర నెల్లూరులో గెలుపు సాధించాలంటే తప్పనిసరిగా అభ్యర్థి మార్పే ప్రధాన లక్ష్యమని తెలుసుకున్న చంద్రబాబు టిడిపి జనసేన పార్టీలో భాగంగా గంగాధర నెల్లూరు టికెట్టు జనసేనకు కేటాయించే విధంగా పావులు కదుపుతున్నారు. దీంతో ప్రధానంగా ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలకు మనో ధైర్యాన్ని కల్పించే నాయకుడు గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి కావాలని చంద్రబాబు నాయుడు సుదీర్ఘ ఆలోచనలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం డాక్టర్ వి ఎం థామస్ను గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి ఇన్చార్జిగా సుమారు 6 నెలల క్రితం చంద్రబాబు నాయుడు నియమించడం జరిగింది.

మిగతా 2 లో

## సిబ్బంది సంక్షేమానికి యాప్ ఆరంభం

జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

02 పేజీలో

## నోడల్ అధికారులు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి

జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్

వివరాలు 2 లో



## అభివృద్ధే మా అభిమతం

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

చంద్రగిరి మండలంలో రూ.1.15 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు అంబరాన్నంటిన ప్రారంభోత్సవ వేడుకలు

02 పేజీలో

హైందవ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని

# పరిరక్షించాడానికే ధార్మిక సదస్సు



**టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి**

**తిరుమల, మేజర్‌న్యూస్**

**తిరుమలలోని అస్థాన** మండపంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ధార్మిక సదస్సు మూడు రోజులపాటు దిగ్విజయంగా సాగింది. ఈ కార్యక్రమాన్ని టీటీడీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోని ఆరేళ్ళ అనంతరం భారీ స్థాయి ఏర్పాట్లలతో ధార్మిక సదస్సు నిర్వహించింది. అనేక మంది పీఠాధిపతులు., మఠాధిపతులు పాల్గొని పలు కీలక సూచనలు చేశారు. సోమవారం ఆస్థాన మంటపంలో సదస్సు ముగిసిన అనంతరం టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సదస్సులో కీలక తీర్మానాలను మీడియాకు వెల్లడించారు. హైందవ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని పరిరక్షించాడానికే ధార్మిక సదస్సు ముఖ్య ఉద్దేశమని భూమన కరుణాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

మిగతా 8 లో

# కాణిపాక అభివృద్ధి..."అదిరింది పెద్దన్న"





దాతల సహకారం రూ,100 కోట్లతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి అలయాన్ని దాతల సహకారంతో సుమారు రూ,100 కోట్లు రూపాయల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదే శాలు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధనం, అట వీ,పర్యావరణం సైన్స్ ,టెక్నలజ్ గనులు,భూగర్భ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి లు సలహాలు సూచనలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖా కమిషనర్ ఆమోదం మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్. బాబు పర్యవేక్షణలో వివిధ రకాల అభివృద్ధి పనులతో మ హాదివ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతున్నామని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు. కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ అభివృ ద్ధికా ర్యక్రమలో భాగంగా ప్రధాన ఆలయాన్ని యు ఎస్ ఎ కి చెందిన గాయాత్రి,ఐకా రవి,బోస్టన్ మాసి చూసె ట్సి, జానికి ,గుత్తికొండ సురేష్ ట%శీ%పా ఫ్లోరిడా యు ఎస్ ఎ అనే దాతల సహకారంతో 9.6 కోట్ల రూపాయల వ్యయంతో పునః నిర్మాణచేసి కుంభాభిషేకం జరిగిన సంగతి విదితమే. 5 కోట్ల రూపాయు వ్యయంతో నూతన స్వామి వారి లడ్డుపోటు,పడితరం స్టారు నిర్మాణం పనులు పూర్తి కావస్తోంది. 6 కోట్ల రూపాయల వ్యయం తో 100 అడుగులు, భక్తులకు స్వాగతం పలికే ఆర్సీ గేట్ నిర్మాణం పనులు పూర్తి కావస్తోంది. అలాగే 24 కోట్ల రూపాయల వ్యయంతో నూతన క్యూ కాంప్లెక్స్ భవనం నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కా నున్నాయి. 16 కోట్ల రూపాయలు వ్యయం తో నూతన బస్టాండ్,షాపింగ్ కాంప్లెక్స్ వంటి అభివృద్ధి నిర్మాణం పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి.అదేవిధంగా 12,12 కోట్ల వ్యయంతో వినాయక సధన్ వసతి గృహం పై అదనపు రెండు, మూడు, అంతస్తులు నిర్మాణం పనులు పూర్తి కావ స్తోంది. అలాగే తెలంగాణా రాష్ట్రా ని కి చెందిన రాధిక,అల్తూరు మహేష్ కుమార్ రెడ్డి అనే దాత సహకారం తో 1 కోటి రూపాయల వ్యయంతో నూతన అద్దాల మండపం నిర్మించడం జరిగిందని వారు తెలిపారు. దాతల సహకారం తో కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయాన్ని అందరి సహకారంతో అంచులు అంచలుగా అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటే శు లు తెలిపారు. అదేవిదంగా కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి సందర్శనార్థం ప్రతి నిత్యం మనరాష్ట్రం నుంచే కాకుండా తమిళ నాడు,కర్ణాటక,కేరళ,మహా రాష్ట్ర,తెలంగాణా వంటి పొరుగురాష్ట్రాల నుంచి తరలి వచ్చే భక్తులు కు దాహం తీర్చే సౌకర్యార్థం యు ఎస్ ఎ కి చెందిన పద్మావతి, ఉమా శంఖర్ అనే దాతలు శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి జల ప్రసాదం అనే తాగునీరు వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశారని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు.

ఆలయ అభివృద్ధిలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక చొరవ

శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక ఆలయంలో అభివృద్ధి కొనసాగేందుకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అత్యంత కీలకంగా వ్యవహరించారు. ఆలయ అభివృద్ధిలో ఆయన పాత్ర చాలా ప్రధానంగా చెప్పవచ్చు. ఆలయ కమిటీ ని ఏర్పాటు చేయడం వారికి ఎప్పుడు వెన్నంటే ఉండి ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తూ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయకుడిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తాదులకు అత్యంత స్వామివారి సేవలను అందించేందుకు ఆయన దిశ నిర్దేశం చేసి దాని ద్వారా ఆలయాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారు. ఆలయ చైర్మన్ ఈవోలతో నిత్యం సమావేశాలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల గురించి ప్రధానంగా చర్చిస్తున్నారు.

**కాణిపాకం ఆలయంలో దళారులు కు కళ్ళెం**
**ప్రధాన ఆలయంలో హారతి పళ్ళెం కు సి సి కెమెరాలు తో బ్రేక్**
**ఆలయానికి పెరిగిన ఆదాయం మొదలు...**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ప్రధాన ఆలయం లో దళారులకు కళ్ళెం వేసి హారతి పళ్ళెం రద్దు చేయడానికి సి సి కెమెరాలు అమర్చడం ద్వారా బ్రేక్ పడడం చేత ఆలయ ఆదాయం భారీగా పెరుగిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు.గతంలో దళారులు వ్యవస్థ, తో ఆలయ ఆదాయానికి గండి పడేది. హారతి పళ్ళెం ఉండటం చేత భక్తులు కానుకలను హారతి పళ్ళెం లో వేచే వారు, దీంతో లక్షలు రూపాయలు ఆలయ ఆదాయానికి గండి పడేఅవకాశంఉండేది అన్నారు.. ఆలయ భద్రత దృష్ట్యా సి సి కెమెరాలు అమార్చడతో చేత హారతి పళ్ళెం కు బ్రేక్ పడి,దళారులు వ్యవస్థకు కళ్ళెం వేయడం చేత ఆలయ ఆదాయం గణనీయంగా పెరిగిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి,ఆలయ ఈవో. ఎ. వెంకటేశు లు తెలిపారు.

**అందరి సహకారంతో ఆలయ అభివృద్ధి**

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయ అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సలహాలు సూచనలు మేరకు దాతల సహకారం స్థానిక ఆలయ ఉభయదార్లు వంటి అందరి సహాయ సహకరాలతోనే ఆలయ తోనే ఆలయం అంచులు అంచులు గా అభివృద్ధి చెందిందని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటే శు లు తెలిపారు.

కాణిపాకం లో త్వరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభో త్సవాలు,శంఖుస్థాపన లు ఉంటాయని,

కాణిపాకం దేవస్థానం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా నిర్మాణం పనులు పూర్తి చేసి అభివృద్ధి కార్యక్రమాలకు త్వరలో ప్రారంభోత్సవాలు చేయడం ,అలాగే మరి కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు కు శంఖుస్థాపన లు చేయును న్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు–పెద్ది రెడ్డి రామచంద్రా రెడ్డి ఆశిషులు మేరకు ఆలయ అభివృద్ధిలో శక్తివంచన లేకుండా కృషి చేసీనా కారణంగానే రెండో విడత కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ పదవి ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి కి వచ్చిందని ఆలయంలోని ప్రతి ఒక్కరు అంటున్నారు.

వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని కాణిపాకం నుంచి తిరుమల కు త్వరలో పాదయాత్ర కూడా చేయబోతున్నట్లు ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్‌రెడ్డి అంటున్నారు. ఆ దంపతులు స్వామివారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేక పూజలు

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయంలో ప్రతి ఏడాది ఆలయ ఉత్సవ ఉభయదార్లు 21 రోజులు పాటు నిర్వహించే స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వినాయక చవితితో ప్రారంభం రోజున శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి కి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం అనువాయితిగా మారింది.అందులో భాగంగా గత ఐదు సంవత్సరాలుగా వినాయక చవితి రోజున స్వామివారికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంధనం,అట వీ,పర్యావరణం సైన్స్,టెక్నాలజి భూగర్భ గనులు శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు చేత పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది.ఈసందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ.మోహన్ రెడ్డి,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు ,వేదపండితులు,అర్చకులు, పూర్ణకుంభలతో మంగళ వాయిద్యాలు నడుమ ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.

కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి ఆలయాన్ని దాతల సహకారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర .ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి లు సలహాలు సూచనలు మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖా,, కమిషనర్ ఆమోదం ప్రకారం,ఆలయ అధికారులు, కాణిపాకం ఆలయ ఉత్సవ ఉభయదార్లు అభిప్రాయం ప్రకారం ఆలయ ఈవో ఎ. వెంకటే శు పర్యవేక్ష ణ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం అలయ ట్రస్టుబోర్డు ముఖ్య ఉద్దేశమని ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. అలాగే మనరాష్ట్రంలోనే కాకుండా తమిళనాడు,కర్ణాటక,తెలంగాణా వంటి పొరుగు రాష్ట్రాల లో ఉన్న పారిశ్రామికవేత్తలు తో తమకున్న పరిచాయలతో దాతల విరాళాలు ద్వారా మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఆలయాన్ని మహాదివ్య క్షేత్రంగా అభివృద్ధి చేయడంలో ట్రస్ట్ చైర్మన్, ఈవో, రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ సహకారాలు, స్థానిక ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలు, మరీ ముఖ్యంగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృషి అనిర్వచనీయమని పలువురు భక్తుదులే బాహాటంగా చెబుతున్నారు..

## మంత్రి కనుసన్నల్లో చిత్తూరు

(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)

చిత్తూరు జిల్లాలో అన్ని నియోజకవర్గాలు ఇప్పుడు పెద్దిరెడ్డి కుటుంబ కనుసన్నల్లో ఉండడం విశేషం. చివరకు మంత్రిరోజా ప్రాతినిధ్యం వహిస్తున్న నగిరిలో సైతం పెద్దిరెడ్డి మాటే చెల్లుబాటు అవుతోంది.ఈసారి రిజర్వ్డ్ నియోజకవర్గాలను తప్పించి మిగతా వాటిలో తన బంధువులతో నింపేసే పనిలో పెద్దిరెడ్డి పడ్డారు. ఎం ఎల్ ఏ చెవిరెడ్డి ఈసారి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యం లో నలుగురు బంధువులకు సైతం ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకుంటునారనే విమర్శలు ఉన్నాయి. పుంగనూరు నుంచి తన సోదరుడి కుమారుడిని నిలబెట్టాలని భావిస్తున్నారు. పీలేరు నుంచి కుమారుడు మిథున్ రెడ్డిని బరిలో దించి మంత్రిని చేయాలని చూస్తున్నారు. పలమనేరులో మరో సోదరుడిని నిలబెట్టినందుకుడిసైడ్ అయ్యారు. తంబళ్లపల్లెలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి ఉన్నారు. మరోసారి ఆయన పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. నగిరి నుంచి ఈసారి రోజాకు టిక్కెట్ ఇవ్వొద్దని హై కమాండ్ పై పెద్దిరెడ్డి ఒత్తిడి పెంచుతున్నట్లు సమాచారం. అయితే రోజా విషయంలో హై కమాండ్ వేరే ఆలోచనతో ఉంది. ఒకవేళ పెద్దిరెడ్డి పట్టు పెడితే మాత్రం రోజా మార్పు అనివార్యం. మొత్తంగా చిత్తూరు జిల్లా వైసీపీ అంటే జగన్ అక్కడ కనిపించరు. అంతా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కబంధహస్తాల్లో పార్టీ చిక్కుకుందన్న సెటైర్లు పడుతున్నాయి. అయితే అభ్యర్థుల మార్పు విషయంలో పెద్దిరెడ్డికి మినహాయింపు ఇచ్చారా అని వైసిపి లోని సీనియర్లు ప్రశ్నిస్తున్నారు.

మొదటిపేజీతరువాయి....

## థామస్ కు
# సీటు గల్లంతే..

అయినప్పటికీ ఇప్పటివరకు నియోజకవర్గంలో తూ తూ మంత్రంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారన్న ప్రచారం సాగుతున్న నేపథ్యంలో ఇప్పటికే నాలుగు సార్లు ఓటమిని చవిచూసిన తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందుబాటులో ఉండి, పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ జీడి నెల్లూరులో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేయాలన్నా తపనతో అధిష్టానం పలు విధాలుగా పలువురితో చర్చలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. గంగాధర నెల్లూరుకు థామస్ నాయకత్వాన్ని వ్యతిరేకిస్తున్న కొంతమంది తెలుగు తమ్ముళ్లు పార్టీ అధినాయకుడికి గంగాధర నెల్లూరుకు స్థానికంగా అందుబాటులో ఉండే నాయకుడిని తెర మీదకు తీసుకురావాలని పలువురు ఇప్పటికే సూచించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో డాక్టర్ థామస్నుతప్పించి కొత్త ముఖానికి అక్కడ కేటాయించాలన్న చర్చ బలంగా వినిపిస్తోందని పార్టీ వర్గాలు అంటున్నాయి. అందులో భాగంగా

నేడు గంగాధర నెల్లూరులో చంద్రబాబు నాయుడు సమక్షంలో రా కదలిరా బహిరంగ సమావేశంలో అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉండడంతో నియోజకవర్గానికి కేటాయించిన థామస్ ఆశలు ఆవిరయ్యే ప్రమాదం ఉందని పలువురు చర్చించుకోవడం కోసమెరుపు

**నేడు గాంధీ టిడిపిలో చేరిక ఆయనకే సీట?**

దీంతో ప్రస్తుతం రాజకీయ వర్గాలలో పెద్ద ఎత్తున ఆయనపై చర్చ కొనసాగుతోంది. ఆయనకే టికెట్టును అందించి అభ్యర్థిత్వాన్ని ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయని ప్రచారం కొనసాగుతోంది. నారాయణస్వామి ప్రస్తుతం ఉపముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఆయనను ఢీకొట్టే సత్తా ఉన్న వ్యక్తి ఆర్ గాంధీ ఏ అని ఇప్పటికే ఆయా ప్రాంతాల ప్రజలు ఆయన అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నారని పవనాలు వేస్తున్న నేపథ్యంలో ఆయనకే సీటు దక్కుతుందని పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. నారాయణస్వామిని ఎదుర్కొనే సత్తా కలిగిన వ్యక్తిగా కూడా ఆయన ప్రజలలో ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారని దీంతో ఆయన చంద్రబాబు సమక్షంలో చేరడమే ఆలస్యం ఆయనకు సీటును అందిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగుతోంది. రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ తన అడుగులను వేస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటించే అంశంలో అత్యంత కీలకంగా వ్యవహరిస్తోంది. ఇందులో భాగంగానేవ్యక్తులను నిలబెట్టేందుకు పావులు కదుపుతోంది. పార్టీ కోసం శ్రమించని వారిని పక్కనపెట్టి నిత్యం ప్రజలలో ఉన్న వ్యక్తులను గుర్తించి సీటులను కేటాయించేందుకు వెనుకాడని చంద్రబాబు అదే పంథాతో ముందుకు వెళ్తారా అనే ప్రశ్న పెద్ద ఎత్తున ఉత్పన్నమవుతోంది. ఈసారి నారాయణస్వామి లాంటి వ్యక్తిని ఢీకొట్టే సత్తా కలిగిన గాంధీ గంగాధర నెల్లూరు టిడిపి సీటును దక్కించుకుంటారని రాజకీయ విశ్లేషకులు పెద్ద ఎత్తున తమ రాజకీయ ఉపన్యాసాలలో పేర్కొంటున్నారు. ప్రజలు కూడా ఆయన వైపే పూర్తి సుముఖతతో ఉన్నారని దీనికి ప్రధాన కారణమే ఆయనను పార్టీలో చేర్చుకోవడమేనంటూ ప్రచారం సాగుతోంది.

## చంద్రగిరి ఎంపీడీవోగా డాక్టర్ వివి సూర్య సాయి



**చంద్రగిరి, మేజర్ న్యూస్**

చంద్రగిరి ఎంపీడీవోగా డాక్టర్ వివి సూర్య సాయి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల నిమిత్తం చంద్రదగిరిలో పనిచేస్తున్న బాలాజీ నాయక్ బదిలీ కాగా, నెల్లూరు జిల్లాలో పనిచేస్తున్న డాక్టర్ వివి సూర్య సాయి చంద్రగిరి కి బది లీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిమిత్తం బదిలీపై ఇక్కడికి వచ్చామని ఎన్నికలను సజావుగా జరుప్రతామన్నారు. చంద్రగిరి పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు ఎన్నికల విధుల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాజకీయ నాయకులు కూడా అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీవోను డాక్టర్ వి వి సూర్య సాయిని అభినందించారు.

# ప్లాస్టిక్ నిషేదం పాటించకపోతే తగిన చర్యలు : కమిషనర్



సూచనలు ఇస్తున్న కమిషనర్ అదితిసింగ్

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**నగర పరిధిలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం పాటించాకపోతే తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ కమిష నర్ అదితి సింగ్ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో సోమవారం ఉదయం మస్టర్ పాయింట్ల వద్ద పారిశుధ్య కార్మికుల అటెండెన్స్ వివరాలను, కొన్ని ఏరియాల్లో పరిశుధ్యం, కొన్ని దుఖాణాల్లో సి ంగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ స్వయంగా పరిశీలించారు. తిరుచానూర్ రోడ్డు, రేణి గుంట రోడ్డు, ఓల్డ్ రేణిగుంట రోడ్డు, శ్రీని వాసపురం, నారాయణపురం సర్కిల్ మస్టర్ పాయింట్ల వద్ద హాజరు పట్టికను పరిశీ లించారు. లక్ష్మీపురం సర్కిల్లో ఒక బార్ వద్ద సింగిల్ యూజ్ ప్లాస్టిక్ గ్లాసులు విక్రయిస్తూ కనబడడంతో కమిషనర్ ఆదేశాల మేరకు ఐదు వేలు జరిమానా విధించారు. అలాగే రేణిగుంట రోడ్డులో రెండు దుఖాణాల ముందు చేత్త వేసి వుండడంతో ఆ రెండు దుఖాణాలకు రెండు వేలు చొప్పున కమిషనర్ ఆదేశాల మేరకు జరిమాన విధించడం జరిగింది. శ్రీనివాసపురంలో పర్యటిస్తూ కాలువల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇ వ్వాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో మాట్లాడుతూ పరి సరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని, చెత్తను ఎ క్కడంటె అక్కడ వేయకుండా, పారిశుధ్య సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు ఎరుగా అందించాలన్నారు. కొన్ని దుఖాణాలను పరిశీలిస్తూ సింగిల్ యూజ్ నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తులను అమ్మినా, ఉపయో గిం చిన జరిమానాలతో బాటు తగు చట్టబద్ద చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి పాల్గొన్నారు.

# కార్వేటి నగరం తహసీల్ధారుగా పుష్ప కుమారి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటి నగరం తహసీ ల్దార్‌గా పుష్పకుమారి సోమ వారం బాధితులు చేపట్టారు. ఈమె కర్నూల్ నుంచి బదిలీపై వచ్చారు. గతంలో పనిచే స్తున్న తహసీల్దార్ ఇంకే కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాల యంలో సూపర్డెంట్ గా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భ ంగా మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలు పరిష్కా రానికి త మ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఎంపీపీ లతా బాలా జీ మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఉప సర్పంచ్ శాంతి శేషాద్రి ఎంపీడీవో మోహన్ మురళి చిత్తూరు జిల్లా సర్వేల సంఘ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మరియు కార్వేటినగరం మండల సర్వేయర్ సురేష్, సుద ర్శన్, సేతు, మాధవ, ఉదయ్ పాల్గొనడం జరిగింది.

# వెదురుకుప్పం తహసిల్దారుగా శివయ్య

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం తహసీల్దారు గా జి శివయ్య సోమ వారం బాధ్యతలు చేపట్టారు. వెదురు కుప్పంలో పనిచేసిన లక్ష్మీనారాయణ ఎన్ని కల నియమావళి ప్రకారం అనంతపురం జిల్లాకు బదిలీ అయ్యారు. తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ లో పనిచేస్తున్న జి శివయ్యను వెదు రుకుప్పం తహసి ల్దా రుగా నియమించడంతో ఆయన సోమవారం వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాల యంలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లా డుతూ మం డలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తా నని తెలిపారు. ప్రజలు రెవెన్యూ ఉద్యోగులకు సహకరించాలని ఆయన కోరారు.



## "స్పందన" వినతులను వేగంగా పరిష్కరించండి..

### కమిషనర్ డా. జె అరుణ



మాట్లాడుతున్న కమిషనర్ డా.అరుణ

**చిత్తూరు సిటీ, మేజర్‌న్యూస్:** "స్పందన" కార్యక్రమ ం లో ప్రజలు నుంచి వచ్చిన వినతులను వేగంగా పరి ష్కరించాలని కమిషనర్ డా. జె అరుణ సంబంధిత అధికారులను ఆదేశించా రు. సోమవారం నగరపా లక కార్యాలయంలో "స్పందన" కార్యక్రమాన్ని నిర్వ హించారు. నగర ప్రజ లు వివిధ సమస్యలపై కమిష నర్ కు వినతలు అందించారు. అందిన వినతులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరి ష్కరించేలా చర్యలు తీసుకున్నారు. స్పందన విన తులపై అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరిపి వేగ ంగా పరిష్కరించాలని, పరిష్కరించిన అనంతరం ని వేదిక సమర్పించాలని ఆదేశించారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ -3, టౌ న్ ప్లానింగ్ 2, మెప్మా 1, ప్రజారోగ్య విభాగం 1 చొప్పున మొత్తం 7 వినతులు అందాయి. కార్యక్ర మంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమ తి, ఎంహెచ్వో డా. లోకేష్, మేనేజర్ ఉమామహే శ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి యాప్ ఆరంభం

### యాప్ ద్వారా 1708 మంది పోలీసులకు సేవలు... మొబైల్ యాప్, వెబ్సైట్‌లు ఆవిష్కరణ

### జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి



మొబైల్‌యాప్‌ను ప్రారంభిస్తున్న ఎస్పీ పరమేశ్వర రెడ్డి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** పోలీసు సిబ్బంది సంక్షేమానికి యాప్ ను ప్రారంభించామని జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మొబైల్ యాప్, వెబ్సైట్లను ఎస్పీ పి.పంమేశ్వర రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ యాప్ ను వెబ్సైట్ ల ప్రారం భిం చామని, దీని ద్వారా 1708 మంది పోలీసులు సేవలను పొందుతారని, కో-ఆపరేటివ్ సొసైటీలో సభ్యులుగా ఉన్న వారి ఫిక్సిడ్ డిపాజిట్, నెలవారి పొదపు, షేర్ క్యాపిటల్ నగదు ఎంత ఉన్నది, ఫిక్సిడ్ డిపాజిట్ పై ఇచ్చే వడ్డీ వివరాలు, షేర్ క్యాపిటల్ పై ఇచ్చే డివిడెంట్ వివరాలు లోన్ అప్లికేషన్ సీనియారిటీ వివరాలు లోన్ మంజూరు వివరాలు లోన్ ఈఎంఐ వివరాలను పిసిసిఎస్ మొబైల్ యాప్, వెబ్సైట్ ద్వారా సభ్యులు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ మొబైల్ యాప్, వెబ్సైట్ లను అభివృద్ధి చేయడంతో **పాటు నిర్వహణను అయాన్ టెక్నాలజీస్ తిరుపతి వారు చేస్తున్నారన్నారు.**

**మొబైల్ యాప్ డౌన్లోడ్ విధానం.....**మొబైల్లో ప్లే స్టోర్ నుంచి పిసిసిఎస్ అనే యాప్ ను డౌన్లోడ్ చేసు కుని రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి ఓ టీపీ ద్వారా లాగిన్ అవ్వాలి. కోపరేటివ్ సొసైటీలో సభ్య త్వం ఉన్న ప్రతి సభ్యుడు ఈ మొబైల్ యాప్, వెబ్సైటు ద్వారా పైన తెలిపిన వివరా లను చూసుకోవచ్చును అలాగే స్టేట్మెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చు. సభ్యులు యాప్ ఉపయోగించే సమయంలో ఏదైనా సహాయం కొరకు సపోర్ట్ అనే ఆప్షన్ ద్వారా టెక్నికల్ టీంను సంప్రదించి మన సమస్యను వారికి తెలిజేస్తే సకాలంలో సదరు స మస్య పరిష్కరించబడుతుందని జిల్లా ఎస్పీ తెలి పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు ఎరిపాలన, కుల శేఖర్ శాంతిభద్రత, విమల కుమారి నేర విభాగం, శివరామిరెడ్డి తిరుమల, ఏవో కిషోర్ కుమార్, డీఎ స్పీలు సురేంద్ర రెడ్డి, రవీంద్రారెడ్డి, పోలీస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సెక్రటరీ చెంగయ్య, అసిస్టెంట్ సెక్రటరీ సోమశేఖర్ రెడ్డి, డైరెక్టర్లు మీనాక్షి, రా మశర్మ, సుబ్బయ్య, జయకుమార్, అయ్యప్ప, విద్యా సాగర్, నవీన్ కుమార్, నగేష్, శారద, పోలీస్ సిబ్బ ంది, అయాన్ టెక్నాలజీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కొండమల్లేశ్వర స్వామి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**మండలంలోని మాంబేడు పం చాయితీ డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి క్షేత్రములో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూ నాంబ స మేత కొండ మల్లేశ్వర స్వామికి సోమవారం అభిషేక పూజ లు చేశారు.స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు ద ర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శించు కు ని తీర్థప్రసాదాలు అందుకున్నారు. మధ్యాహ్నం అన్నమ య్య కీర్తనలతో భక్తులను అలరింప జే శా రు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వహకులు ఏ ర్పాట్లను పర్యవేక్షించారు



### రైతులకు అందించే ఎరువులను

## పరిశీలించిన ఏ డి ఏ ఉమా



ఎరువులను పరిశీలిస్తున్న ఏడీఏ ఉమా తదితరులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎరువులను వ్యవసాయ శాఖ ఏ డి ఏ ఉమా తనిఖీ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ రై తులకు రైతు భరోసా కేంద్రం అన్నురు, కొల్లగుంట, గోపిశెట్టిపల్లి, ఆర్కే విబీ పేట, అమ్మపల్లి, కత్తిరిపల్లి, డిఎంపురం, రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గలవారు రైతులు కొనుగోలు చేసుకోవచ్చున్నారు. వ్యవసాయ శాఖ అధికారి హేమలత, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# కాకమ్మ కబుర్లు, గాలి హామీలు...

### అభివృద్ధి లేదు.. ఆయన జాడ అసలే లేదు... టీడీపీ యువనేత పులివర్తి వినీల్ విమర్శలు



పులివర్తి వినీల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**రామచంద్రపురం,మేజర్ న్యూస్..**కాకమ్మ కబుర్లు చెప్పి, గాలి హామీలు ఇచ్చి గత రెండు పర్యాయాలు చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు. 'మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని " "బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన రామచంద్రాపురం మండలం, గణేశ్వర పురం పంచాయతీ కొత్త కండిగ గ్రామం లోపర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు వినీల్ కు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పి, నియోజకవర్గం ప్రజలు నా కుటుంబం అని నమ్మబలికి.. ఈ నాలు గున్నర ఏళ్లలో సుమారు 5 వేల కోట్లు రూపాయలు వెనకేసుకుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మొఖం చాటేశారని పులివర్తి వినీల్ విమర్శించారు. ఎర్రచందనం, ఇసుక, మఠం భూములు, దోపిడీలు, గంజాయి ఇలా ఒకటేమిటి అన్ని విధాలా నియోజకవర్గాన్ని దోచేశారని మండిపడ్డారు. చంద్రగిరి అభివృద్ధిలో 30 ఏళ్లు వెనుకబడిం దని అన్నారు.చంద్రగిరిని గాడిలో పెట్టాలంటే ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని "పులివర్తి నాని"కి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఓటమి భయంతో దొడ్డి దారిలో అందలం ఎక్కాలని ఎమ్మెల్యే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 30వేలకు పైగా బోగస్, దొంగ ఓట్లు నమోదయ్యాయని పోరాటం చేస్తున్నా అధికారులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పులివర్తి నానితోనే అవినీతి రహిత పాలన సాధ్యమవు తుందని స్పష్టం చేశారు.మహానాడు వేదికగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు అద్భుతమైన ఆదరణ లభిస్తోందని పులివర్తి వినీల్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ. 1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాదు అదనంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని చెప్పారు. రాష్ట్ర సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో టీటీడీ, రామచంద్రపురం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, ఉమాపతి నాయుడు కొరహరి ప్రసాద్ నాయుడు, నరసింహారెడ్డి, రావిరెడ్డి, సురేంద్ర నాయుడు, బండి విజయ్ కుమార్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, రమణారెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవయవదానం అవగాహన

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో అవయవ దానం దాని ప్రాముఖ్యతను తెలియజేస్తూ సోమవారం జీవనదానం అనే అంశంపై డాక్టర్ గూడూరు సీతామహాలక్ష్మి ఉపన్యాసం ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వి సి భారతి, రిజిస్ట్రార్ రజిని ప్రోత్సాహంతో విద్యావతి ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆరినేటర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తవిత తులసి, డాక్టర్ కే స్వాతి, డాక్టర్ కే సుజాత, డాక్టర్ అనిత,డాక్టర్ శిరీష డాక్టర్ సునీత, డాక్టర్ మల్లేశ్వరమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.



అవయవదానంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రసాద్ రెడ్డి

### అర్హులైన వారికి ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్



ఇంటి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎంపీపీ ప్రసాద్ రెడ్డి

**గుడిపాల, మేజర్ న్యూస్.** ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి అర్హులైన వారికి ఇంటి పట్టాలను పంపిణీ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ప్రసాద్ రెడ్డి తన కార్యాలయంలో అర్హులైన వారికి ఇంటి పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రవేశపెట్టిన జగనన్న ఇండ్ల నిర్మాణ పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. గట్రాల మిట్ట పంచాయతీ నందు 8 ఇంటి పట్టాలను రిజిస్ట్రేషన్ చేసి పట్టాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్ రెడ్డి మండల సచివాలయాల కన్వీనర్ సాయి మొదలైన వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే గాంధీ వైసీపీ పార్టీకి రాజీనామ




మాట్లాడుతున్న గాంధీ

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**వైసీపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీల్లో దళితుల గౌరవం లేదన్నారు. జిల్లా మంత్రి పెద్ది రెడ్డి దళిత వర్ణాలను అణిచివేసే ప్రయత్నం చేసినట్లు పేర్కొన్నారు. గడిచిన 12 సంవత్సరాలుగా పార్టీలో కొనసాగుతున్న తనకు ముఖ్యమంత్రి జగన్ కనీసం ఒకసారి కూడా అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదని వాపోయారు. జిల్లాలో దళితుల పట్ల అణిచివేత ధోరణిలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధిపత్యం పోరు కొనసాగుతోందన్నారు. జిల్లాకు చెందిన దళిత ఎమ్మెల్యేలకు మాత్రమే టికెట్లు లేకుండా చేశారన్నారు. రామచంద్రారెడ్డి తీరుని సాక్షాత్తు వైసీపీ ఎమ్మెల్యే ఆదిమూలం మాటల్లోనే ఇటీవల విన్నామన్నారు. బడుగు బలహీన వర్గాలను బానిసలుగా చూస్తున్న ఈ పార్టీలో తాను ఇమడలేక పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం నాడు గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో జరగబోయే రా కదలిరా కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి పార్టీలో చేరబోతున్నానని ఆర్ గాంధీ తెలిపారు.

## ఘనంగా కోదండ యాదవ్ జన్మదిన వేడుకలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:**టిడిపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పార్టీ కార్యాలయంలో బారీ కేక్ కట్ చేసి తెలుగుదేశం కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ కోదండ యాదవ్ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి జిల్లా స్థాయిలో విశేష కృషి చేశారని తెలిపారు. అనంతరం కోదండ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తానని జిల్లా వ్యాప్తంగా ఉన్న నాయకులు కార్యకర్తలు సమన్వయం చేసుకొని పార్టీ విస్తృతస్థాయి సమావేశాలను ఏర్పాటు చేసి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, మాజీ మేయర్ కటారి హేమలత, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిజేయం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గురుజాల జగన్మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాజూరు బాలాజీ, వై వి.రాజేశ్వరి, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, సునీల్ చౌదరి, వెంకటేశయాదవ్. జయచంద్ర నాయుడు, బుల్లెట్ రమణ, మేషాక్, హేమాద్రి నాయుడు, శశి కార్ బాబు, మధు, అతు బాయ్, జాఫర్, రఘు, రాజా, సురేష్. జైపాల్, నవాజ్, వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న దృశ్యం

### తపస్య పాఠశాలలో

## "లర్నింగ్ ఉత్సవ్" మట్టి పై విద్యార్థుల వివరించండి



"లర్నింగ్‌ఉత్సవ్ కార్యక్రమంలో విద్యార్థులు

**రేణిగుంట మేజర్ న్యూస్:** డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాలలో "లర్నింగ్‌ఉత్సవ్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట పట్టణంలోని ఆదివారము తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్య ఓఅతిథిగా ఐ.ఐ.టి తిరుపతి డైరెక్టర్ కె .యన్ సత్యనారాయణ విచ్చేసి, అయన చేతుల మీదుగా ఈ లర్నింగ్ ఉత్సవ్ ను ప్రారంబి,ంచారు. అనంతరం రెండో తరగతి విద్యార్థులు మట్టి పై వివరించండి వీక్షకులకు వివరిస్తూ మట్టికి చాల ప్రాముఖ్యత ఉందని పురాతన కాలంలో మట్టి పాత్రలు మట్టి కుండలు తయారుచేసి వాటిని ఉపయోగించుకునే వారు అని ప్రస్తుత ఆధునిక యుగంలో రసాయనలతో ఏర్పడినటువంటి వాటిని ప్రజలు ఉపయోగిస్తున్నారని దీని ద్వారా మట్టిలో, నీటిలో కాలుష్యం పెరుగు తుందని కనుక ఇకనైనా ప్రతి ఒక్కరూ కాలుష్యం చేయకుండా మట్టి పాత్రని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రసంగం అనంతరం తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ మాట్లాడుతూ 500 విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శన లో ఉం చడం విశేషమని తెలిపారు. ఇందులో ఎ ాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తపస్య డైరెక్టర్ ాఅనూష అభినందనలు తెలి యజేశారు.

## గణనాథుని సేవలో మాజీ రాజ్యసభ సభ్యులు మంచు మోహన్ బాబు



**ఐరాల, మేజర్‌న్యూస్:**కాణిపాక౦ం స్వయంభూ శ్రీ వరసిద్ధి వి నాయక స్వామి వారిని మాజీ రాజ్యసభ సభ్యులు మంచు మో హన్ బాబు సోమవారం దర్శిం చుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన వారికి ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, ర్చకులు,వెదపండితులు, రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. తరువాత వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు అబి, షేకం నిర్వహించారు. అనం త రం వారి కి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన తరువాత వా రికి ఆలయ ఎఈఓ విద్యా సా గర్ రెడ్డి చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రప టాలు, శేష వస్త్రాలు అంద జే శారు. వైఎస్ఆర్ సి పి నాయ కులు చిన్నారెడ్డి, రవిచంద్రా రె డ్డి,సుధీర్ పాల్గొన్నారు.

## కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలి



మాట్లాడుతున్న పెంచల కిషోర్

### జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్

**(తిరుపతి, మేజర్ న్యూస్ బ్యూరో)**రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులు కేటాయించబడిన వివిధ శాఖల నోడల్ అధికారులు తమకు కేటాయించిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి పెంచల్ కిషోర్ ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో ఎన్నికల ప్రక్రియపై డిఆర్ఓ సంబంధిత ఎన్నికల విధులు కేటాయించబడిన నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ.. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవి అని, ఏ చిన్న పొరపాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. నోడల్ అధికారులు ఎప్పటికప్పుడు తమకు కేటాయించిన విధులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎన్నికలు సజావుగా జరిగేలా వారి విధులను నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎలక్షన్ విధులు కేటాయించబడిన జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పులిచెర్ల తహసీల్దారుగా వసంతలత



కల్లూరు మేజర్ న్యూస్..పులిచెర్ల మండల తహసిల్దారుగా వసంతలత పదవి బాధ్యతలు సోమవారం చేపట్టడం జరిగింది. ఇక్కడ పనిచేస్తున్న తహసిల్దారు శేషగిరిరావు అనంత పురం జిల్లాకు బదిలీ కావడం జరిగింది. సందర్భంగా నూ తనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దారు వసంతలత విలే కరులతో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. మండలంలో పనిచేస్తున్న విఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరి ం చాలని అన్నారు. రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి తహశిల్దారుగా జి మారుతి



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి తహశి ల్దారుగా జి మారుతి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇటీ వల ఇక్కడ పనిచేస్తున్న తహశి ల్దారు శిరీష బదిలీపై కడప జిల్లాకు వెళ్లడంతో, అనంతపురం జిల్లాలో పనిచే సున్న మారుతి చంద్రగిరికి తహశి ల్దారుగా వచ్చారు. పదవి బాధ్యతలు చేప ట్టిన అనంతరం ఆయన మండల సా యి అధికా రుల సమావేశాన్ని నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు వివరించారు. ప్రజ లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకు ంటామని తెలిపారు.

## రైతు భరోసా కేంద్రానికి తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ అధికారి

కార్వేటినగరం మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారి హేమలత తనిఖీ నిర్వహించారు. మండలంలో ఉన్న గాదంకి, అన్నూరు, రైతు భరోసా కేంద్రాలను ఆమె తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అందించే ఎరువులు అందుబాటులో ఉందని ఆసక్తిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని. ఈ కార్యక్రమంలో రైతులు సిబ్బంది పాల్గొన్నారు.



రిజిస్టర్‌ను తనిఖీ చేస్తున్న అధికారిని

# ఉత్తమ సేవలకు పురస్కారాలు



పురస్కారాలను అందచేస్తున్న దృశ్యం

**కుప్పం, మేజర్‌న్యూస్:** సమాజ సేవే ధ్యేయంగా, నిరుపేద కుటు ంబాలకు అండగా, పేదవాడి కష్టానికి బాసటగా నిలబడి ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు ది శా నిర్దేశం చేస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన సేవా సంస్థ కుప్పం లయన్స్ క్లబ్ ఆఫ్ వారి యర్స్ సేవలకు మెచ్చి ప్రపం చ స్థాయి లయన్స్ క్లబ్ వారు కు ప్ప ం లయన్స్ క్లబ్ సేవలను గురించి ఉత్తమ సేవా పురస్కారాలను అందించడం జరిగింది. ఆదివా రం నాడు బెంగళూరులో జరిగిన ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ సమావేశంలో కుప్పం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రస్తుత రీ జనల్ చైర్పర్సన్ డా. ఎ. మహేష్ పాల్గొని ఈ ఉత్తమ సేవా పుం స్కాలను అందుకోవడం జరిగి ం ది. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ లయన్స్ క్లబ్ కుప్పం ప్రాంతంలో మొదలుపెట్టి అతి త క్కువ కాలంలోనే కుప్పం ప్రాంత పేరును ప్రపంచ స్థాయికి తీసుకె ళ్లడం ఎంతో గర్వంగా ఉందని అందుకు సహకరించిన తమ తోటి సహోదరులు తమ క్లబ్ స భ్యులు అందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. త్రీ రాష్ట్ర సంఘమైన కుప్పం ప్రాంతంలో కంటికి కనిపించని ఎంతో మంది పేదవారు ఆకలితో ఉంట్టు తమ రోజువారీ జీవనాన్ని కొ నసాగించడానికి ఎన్నో కష్టాలను పడుతున్నారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవడానికి కుప్పం ప్రాంతంలో ఒక ప్రపంచ స్థాయి సేవా సంస్థ ఒకటి ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ఇప్పుడున్న కుప్పం లయన్స్ క్లబ్ తమ తోటి సహచరులను సంప్రదించి నప్పుడు వారు వెంటనే ఇటువంటి కా ర్యక్రమాలకు లయన్స్ క్లబ్ వంటి ఓ ప్రపంచ స్థాయి సేవా సంస్థ ఒకటి మన కుప్పం ప్రాంతానికి రావడం అటువంటి సేవా సంస్థ లు మనం కూడా భాగస్వా ము లు కావడం ఎంతో గొప్ప విష యమని వెంటనే లయన్స్ క్లబ్‌ను ప్రారంభించాలని ప్రతి ఒక్కరు కూడా ముందుకు రావడం అతి తక్కువమంది పేదవారికి సేవ ల ను అందించడం తమ ద్వారా పే దలకు సహాయం జరిగిందని ఇం టర్నేషనల్ లయన్స్ క్లబ్ వారు గుర్తించారనే దానికి ఈ ఉత్తమ పురస్కారాలే ఉదాహరణ అని ఇవే కాకుండా ఇంతకు మునుపు కూడా తమ లయన్స్ క్లబ్ కు ఎన్నో పురస్కారాలు లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ గవర్నర్ డా. రామరాజ్, వైస్ డిస్టిక్ గవర్నర్ చంద్రా రెడ్డి, అశ్వత్ నారాయణ, మాజీ డిస్టిక్ గవర్నర్లు రామచంద్రన్, వినుతా ప్రకాష్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ పరేశ్ సేథ్ పలువురు పాల్గొన్నారు.



## ప్రతి భక్తుడూ సంతృప్తికరంగా భోజనం చేయాలి

**- దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నిత్య అన్నదానంలో ప్రతి రోజూ సుమారు 7000 మంది భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేస్తున్నారు. నిత్య అన్నదానంలో అన్న ప్రసాదాలు రుచి నాణ్యత ఏమాత్రం తగ్గకుండా ఉండేలా దేవస్థానం ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుంది. శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు నిత్యాన దానంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ నిత్యాన్నదానాల్లో నాణ్యమైన వస్తువులను వినియోగిస్తూ అన్నప్రసాదాలు రుచిగా ఉండేలా ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే నిత్యన్న ప్రసాదం వడ్డింపుల్లోనూ ప్రతి భక్తుడు తృప్తిగా భోజనం చేసే విధంగా నిత్య అన్నదానం అమలు జరిగేలా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆకస్మిక తనిఖీలు చేస్తూ అన్నప్రసాదాల రుచిని తనిఖీ చేస్తూ భక్తులు అన్న ప్రసాదాల స్వీకరించిన తర్వాత అన్న ప్రసాదాలు చాలా బాగున్నాయి అని తృప్తి చెందే విధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు కృషి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం నిత్యాన్నదాన ప్రసాదం స్వయంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు భక్తులతో కలిసి స్వీకరించి అన్న ప్రసాదాల రుచి నాణ్యతలపై అక్కడ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతిభక్తుడు సంతృప్తికరంగా భోజనం చేసే వెళ్లే విధంగా అన్నప్రసాదాలను తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.

## విచ్చల విడిగా గ్రావెల్ దోపిడీ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** జనసేన విజయయాత్ర 54 వ రోజు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇంటింటికీ ప్రచారం తొట్టంబేడు మండలం, రౌతు సువరమాల పంచాయతీలో ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి వినుత కోటా నిర్వహించారు, జనసేన పార్టీ నాయకులకు పూల వర్షంతో మంగళ హారతులతో జనసేన పార్టీ నాయకులకు ఘన స్వాగతం పలికారు, పంచాయతీలో ప్రచారం నిర్వహించి ఉమ్మడి మినీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వం అవశ్యకతను వివరించారు. ప్రజలకు ఈ వైసీపీ ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదుసుధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలను, దోపిడీలను వివరించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో జనసేన ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని, తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని కోరారు. పంచాయతీ పరిధిలో కొండలను, ప్రభుత్వం భూములను తొవ్వి కోట్లకి అమ్ముకున్నారు, గ్రామానికి వెళ్ళే ప్రధాన రోడ్డు గుంతలమయం అయ్యింది, స్ట్రీట్ లైట్లు లేవు, డ్రైనేజ్ కాలువలు లేవు, తదితర సమస్యలు తెలిపారు, ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, జనసైనికులు హరి కృష్ణ, లక్ష్మి నారాయణ, రాకేష్, తేజ, శివ, నాయకులు దండి రాఘవయ్య, తోట గణేష్, కావలి శివకుమార్ ,పార్టీ నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ ప్రచారంలో కోట వినుత చంద్రబాబు

## టీటీడీకి ద్విచక్ర వాహనం విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవా రికి సోమవారం బిగాస్ సంస్థ ప్రతినిధులు విద్యుత్ ద్విచక్ర వాహనాన్ని విరాళంగా అందించారు. ఈ వాహనం 1.20 లక్షలు అని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ముందుగా అలయం వద్ద ఈ వాహనానికి పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాహనం తాళాలను డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్ కు అందజేశారు.



## శ్రీసిటీలో పర్యటించిన కేంద్ర పర్యావరణ,
# అటవీ శాఖ ఉన్నతాధికారుల బృందం

**- సుస్థిర పర్యావరణ అభివృద్ధి చర్యల పట్ల ప్రశంస**

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** చెన్నైలోని పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ప్రాంతీయ కార్యాలయానికి చెందిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ డాక్టర్ వి.జార్జ్ జెన్నర్, ఐఎఫ్ఎస్, శ్రీసిటీని సోమవారం సందర్శించారు.ఈ పర్యటనలో శ్రీయుతులు యువరాజ్, ఐఎఫ్ఎస్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్, చెన్నైబీ బాలాజీ, ఐఎఫ్ఎస్, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్, ఇంటిగ్రేటెడ్ రీజనల్ ఆఫీస్, విజయవాడ, రామాయపట్నం పోర్ట్ మేనేజింగ్ డైరెక్టర్ పి.ప్రతాప్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. శ్రీసిటీ వ్యవస్థాపక మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వారికి ఘనస్వాగతం పలికి, బిజినెస్ సిటీ యొక్క ముఖ్య అంశాలను వారికి వివరించారు. పారిశ్రామిక పార్క్ యొక్క,కర్బన్ సూన్యత స్థితిని అందుకోవడానికి అమలు చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తూ, పారిశ్రామిక వృద్ధి మరియు సుస్థిరత మధ్య సంపూర్ణ సమన్వయంతో ప్రపంచ స్థాయి వ్యాపార కేంద్రాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని ఆయన చెప్పారు.శ్రీసిటీలో ప్రకృతికి ఇస్తున్న ప్రాధాన్యతను పేర్కొంటూ, 'స్వచ్ఛమైన వాతావరణంలో పరిశ్రమలు, జీవావరణం మధ్య సామరస్య సమ్మేళనాన్ని డాక్టర్ జార్జ్ జెన్నర్ ప్రశంసించారు. డాక్టర్ సన్నారెడ్డి కృషిని కొనియాడుతూ, చెన్నైకి అత్యంత సమీపంలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలతో ఇంత చక్కటి ప్రణాళికతో కూడిన నగరాన్ని చూడటం ఆశ్చర్యంగా ఉందని అన్నారు. ఇంత చక్కని, పరిశుభ్రమైన, పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో, దేశ, విదేశాలకు చెందిన వివిధ పరిశ్రమలకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పరచి, వేలాది మంది స్థానిక ప్రజలకు



శ్రీసిటీ జీవనోపాధిని కల్పించటం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. వారందరూ వివిధ ప్రదేశాలలో పర్యటించి, ఇసుజు మోటార్స్ ఉత్పత్తి యూనిట్‌ను సందర్శించారు. శ్రీసిటీ యొక్క మౌళిక సదుపాయాలు, పర్యావరణ అనుకూల వాతావరణం పట్ల ఆకర్షితులైన వారంతా, దాని పరిపూర్ణ ప్రణాళిక, ఖచ్చితమైన అమలు, స్థిరమైన పట్టణీకరణ సూత్రాలు, ఉద్యోగ కల్పనపై ఆసక్తి,, పరిసర ప్రాంతంపై చూపుతున్న సానుకూల ప్రభావం వంటి వివిధ అంశాలను ప్రశంసించారు.

# అభివృద్ధే మా అభిమతం- తుడా చైర్మన్ మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలంలో రూ.1.15 కోట్ల అభివృద్ధి పనులను తుడా చైర్మన్,చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సోమవారం ప్రారంభోత్సవాలు అంబరాన్నంటాయి.. పనపాకం పంచాయతిలో 25 లక్షలతో నిర్మించిన పనపాకం సచివాలయంను ప్రారంభించారు,అనంతరం పనపాకం పంచాయతీ పాకాలవారి పల్లెలో 24లక్షలతో నిర్మించిన ప్రాతమిక పాఠశాలను ప్రారంబించారు. కల్ రోడ్డుపల్లి పంచాయతిలో 25లక్షలతో నిర్మించిన సచివాలయం ప్రారంభించారు. ఎం.కొంగరవారి పల్లిలో 40 లక్షలతో నిర్మించిన సచివాలయంను ప్రారంభించారు. సోమవారం పలు అభివృద్ధి పనులను



తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డిట్లాడుతూ..అభివృద్ధే మా అభిమతంగా ప్రజల సౌకర్యార్థం.. పనపాకం పంచాయతీలో సచివాలయం భవనం, మండల ప్రాథమిక పాఠశాల భవనం కల్ రోడ్డు పల్లిలో సచివాలయం భవనం, ఎం.కొంగరవారి పల్లిలో సచివాలయం భవనంను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. ప్రభుత్వ కార్యాలయాలు పల్లె ప్రజలకు అందుబాటులోకి రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జెడ్పీటీసి యుగంధర్ రెడ్డి,వైఎస్ యంపిపి వెంకటరత్నం, ఐతేపల్లె డివిజన్ వైఎస్సార్ సిపి అధ్యక్షులు అగరాల దేవారెడ్డి,వరలక్ష్మి, జూపార్కు డైరెక్టర్ మణియాదవ్, పనపాకం అధ్యక్షులు పానేటి చెంగల్రాయులు, సిహెచ్ రెడ్డెప్ప, మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పసల నాగరాజు, కసా గోపాల్, నాగభూషణం,అమాస నాగేశ్వరరావు, అజయ్ కుమార్, దూర్వాసులు, శేఖర్, అమాస భాస్కర్, పాకాలవారిపల్లె యస్, యం,సి.చైర్ పర్సన్ గౌతమి, సచివాలయం కార్యదర్శి శిరీష,కల్ రోడ్ పల్లె పంచాయతి అధ్యక్షులు రమేష్, పాండురంగనాయుడు,మోహన్ నాయుడుబాలాజీ, ముంగిపట్టు సర్పంచ్ భారతి, దామోదరనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతో క్యాన్సర్‌ను నివారించవచ్చు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళావిశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్ర అసోసియేట్ ప్రొఫెసర్. డాక్టర్. కే. హైమావతి ప్రపంచ కాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం క్యాన్సర్ పై మహిళా ప్రాంగణంలో శిక్షణ పొందుతున్న మహిళలకు అవగాహన కల్పించారు. డాక్టర్.కే. హైమావతి మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని 2000 సం నుంచి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న క్యాన్సర్‌కి గల కారణాలు, చికిత్స, నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్నామన్నారు. క్యాన్సర్లను గురించి అవగాహన కల్పించి వాటి లక్షణాలను చికిత్స విధానాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. మహిళలు ఆరోగ్యం పై అవగాహన కలిగి ఉండడం ఎంతోఅవసరమని మహిళలను వేధించే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమని, వీటిని ప్రారంభ దశలోనే గుర్తించినట్లయితే మరణాలను తగ్గించవచ్చన్నారు. రొమ్ము క్యాన్సర్ ను స్వీయ పరీక్ష ద్వారా గుర్తించవచ్చని, గర్భాశయ క్యాన్సర్‌ను స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా గుర్తించవచ్చని తెలిపారు. భారతదేశంలో 2022లో 14.61 లక్షల మంది ఈ మహమ్మారిన మారినపడ్డారు. అఖిలభారత వైద్య విజ్ఞాన సంస్థ నివేదిక ప్రకారం 2026 నాటికి ప్రతి సంవత్సరం 20 లక్షల మంది క్యాన్సర్ తో మరణించే ప్రమాదం ఉందని తెలిపిందన్నారు. కనుక ప్రతి ఒక్కరూ వివిధ రకాల క్యాన్సర్ల లక్షణాలను ప్రారంభ దశలోని గుర్తించి



పూర్తి అవగాహన కలిగి ఉండి చురుకైన భాగస్వామ్యంతో క్యాన్సర్ ను నివారణకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్లో 9 నుంచి 14 సంవత్సరంల్లోపు అమ్మాయిలలో గర్భాశయ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ అందుబాటులో తెస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల క్యాన్సర్ నివారణకు టీకాలు అందుబాటులో ఉన్నాయని, ఇవి టాటా క్యాన్సర్ హాస్పిటల్, ఇతర ప్రైవేట్ హాస్పిటల్లో అందుబాటు లో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశం అవసరం ఉన్నవారు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఫర్జానా ఇతర సిబ్బంది,మహిళా అధ్యయన కేంద్ర సిబ్బంది డాక్టర్.ఎం.ఇంద్రాణి, డాక్టర్ ఎం.సుచరిత మహిళలు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
6 ఫిబ్రవరి 2024

### రా కదలిరా బహిరంగ సమావేశం

## విజయవంతం చేయండి-కిషన్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు మంగళవారం గంగాధర నెల్లూరు మండలం రామా నాయుడుపల్లి వద్ద ఏర్పాటు చేసిన రా కదలిరా బహిరంగ సమా వేశాన్ని విజయవంతం చేయాలని ఎన్నారై కోఆర్డినేటర్ గురు సాల కిషన్ చంద్ కోరారు. నియోజకవర్గంలోని ఆరు మండ లాల ప్రజలు, కార్యకర్తలు, నా యకులు, అభిమానులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

## పెనుమూరు తహశీల్దార్‌గా సుభద్ర



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు మండల తహశీల్దారుగా సుభద్ర సోమవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక కార్యాలయం అధికారులు, సిబ్బంది స్వాగతం పలికారు. ఇక్కడ తహ శీల్దార్‌గా పనిచేస్తున్న కళావతి కదిరి మండలానికి బదిలీపై వెళ్లారు. ఈమె స్థానంలో నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం తహ శీల్దార్‌గా పనిచేస్తూ డిప్యూటేషన్‌పై జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అక్కడినుండి బదిలీపై పెనుమూరు మండల తహశీల్దార్‌గా వచ్చిచనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాబోవు ఎన్నికల సమయం వల్ల ఈ మండలానికి తహశీల్దార్‌గా బదిలీ చేసినట్లు తెలిపారు.

## అక్రమ లే అవుట్‌లలో మున్సిపల్ బోర్డులు: కమిషనర్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలో మున్సిపాలిటీ ఆదాయానికి గండికొడుతూ అనుమతులు లేకుండా వ్యాపారాలు చేస్తున్న అక్రమ లేఅవుట్లలో బోర్డులు ఏర్పాటు చేసినట్లు కమిషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని సూర్య నగర్, రాగాని పల్లె రోడ్డు లోపల సర్వే నెంబర్లు 242/5, 234/1, 234/5లో గల భూములలో అక్రమ వ్యాపారాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సుభద్ర, సిబ్బంది కలిసి బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనిపై సబ్ రిజిష్టర్, తహసిల్దార్ కు ఈ విషయంలో నిలుపుదల చేయాలని తెలిపామన్నారు. ఎవరైనా మున్సిపాలిటీ అనుమతి పొంది వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ఇలాంటి అక్రమాలు కొనుగోలు చేసిన ఇంటి స్థలాలకు మున్సిపల్ అనుమతులు మంజూరు చేయడం జరగదని తెలిపారు. ప్రజలు ఈ విషయాలను గమనించాలని కోరారు. పట్టణంలో ఎలాంటి లే అవుట్లను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రేషన్ వాహనాలపై ప్రధానమంత్రి స్టిక్కర్లు

కార్వేటి నగరం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం వాహనాలపై మండల బిజెపి పార్టీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్టిక్కర్స్‌ని అంటించాడు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో పేదలకు ఉచితంగా బియ్యాన్ని ఐదేళ్లపాటు ఇవ్వాలని ఈ విషయాలు ప్రజలు తెలుసుకోవాలన్నారు. రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు.

## తపస్య పాఠశాలలో "లర్నింగ్ ఉత్సవ్"



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** డాక్టర్ బషీర్స్ తపస్య పాఠశాలలో " లర్నింగ్ ఉత్సవ్ " కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రేణిగుంట పట్టణంలోని ఆదివారము తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐ.ఐ.టి తిరుపతి డైరెక్టర్ కె.యన్ సత్యనారాయణ విచ్చేసి, అయన చేతుల మీదుగా ఈ లర్నింగ్ ఉత్సవ్‌ను ప్రారంభించారు. అనంతరం రెండో తరగతి విద్యార్థులు మట్టి పై వివరించండి వీక్షకులకు వివరిస్తూ మట్టికి చాల ప్రాముఖ్యత ఉందని పురాతన కాలంలో మట్టి పాత్రలు మట్టి కుండలు తయారుచేసి వాటిని ఉపయోగించుకునే వారు అని ప్రస్తుత ఆధునిక యుగంలో రసాయనలతో ఏర్పడినటువంటి వాటిని ప్రజలు ఉపయోగిస్తున్నారని దీని ద్వారా మట్టిలో, నీటిలో కాలుష్యం పెరుగుతుందని కనుక ఇకనైనా ప్రతి ఒక్కరూ కాలుష్యం చేయకుండా మట్టి పాత్రని ఉపయోగించుకోవాలని తెలిపారు. ప్రసంగం అనంతరం తపస్య పాఠశాల అధినేత విక్రమ్ షాలీ మాట్లాడుతూ 500 విద్యార్థులు 250 ప్రాజెక్టులను ప్రదర్శన లో ఉంచడం విశేషమని తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తపస్య డైరెక్టర్ కె అనూష అభినందనలు తెలియజేశారు.

## లక్ష మెజార్టీ లక్షంగా పనిచేస్తాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో కుప్పంలో టిడిపి అధినేత చంద్రబాబుకు లక్ష మెజార్టీ లక్షంగా తమంత కలిసికట్టుగా పనిచేస్తామని వన్యకుల క్షత్రియ యువత కంకణం కట్టుకున్నారు. కుప్పం మండలం పెద్ద బంగారు నత్తం శ్రీ ధర్మరాజుల స్వామి ఆలయంలో సోమవారం వన్యకుల క్షత్రియ యువత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికలు అయ్యేంతవరకు యువత ముందుండి ప్రచారంలో పాల్గొంటామని యువకులు కంకణం కట్టుకున్నారు. చంద్రబాబు కోసం సైనికుల్లా పనిచేస్తామని యువకులు పేర్కొన్నారు.



# సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నను గెలిపించండి

### - తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి జగనన్నను గెలిపించుకునేందుకు మీరంతా సిద్ధం కావాలంటూ తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం చంద్రగిరి మండలం మిట్ట పాలెం పంచాయతీలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల సమర శంఖం పూరించారు. మండలంలోని రామిరెడ్డిపల్లి, నరసింగాపురం, మిట్టపా లెం, శానంబట్ల పంచాయతీలలో విశేష ఆదరణతో' ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల నుంచి విశేష ఆదరణ లభించింది. ఆయా పంచాయతీలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ.. గజమాలలు, దుస్సాలువలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. అంతకుముందు ఆయా పంచాయతీల పరిధిలో పార్టీ జెండాల ఆవిష్క రణలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. సభా ప్రాంగ ణంలో ఏర్పాటు చేసిన అభివృద్ధి, సంక్షేమ బోర్డ్‌ను ఆవిష్కరించారు. పంచాయతీ ప్రజలతో మమేకమయ్యారు. వారితో ఆప్యాయంగా మా ట్లాడారు. వారి నుంచి వినతులు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తా నని స్పష్టం చేశారు. పేద ప్రజల భవిష్యత్తును మరింత గొప్పగా మా ర్పు చేసే పరిపాలనను అందజేస్తున్న సీఎం జగన్.. 2024 ఎన్నికల్లో చేకూరే విజయం చారిత్రాత్మకంగా నిలుస్తుందని మోహిత్ రెడ్డి అన్నా రు. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి ఇచ్చిన హామీ లను 99 శాతం మేర అమలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే చంద్రగిరి నియోజక వర్గంలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేశామన్నారు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి. కులం, మతం, వర్గం, పార్టీలను అతీతంగా ప్రభుత్వ పథకాలు అందజేశామన్నారు. అంతే కాకుండా ఎమ్మెల్యే చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తిగతంగా చేసిన సాయం ప్రజల గుండెల్లో గుడి కట్టారని ప్రజా ప్రతినిధులు పేర్కొన్నారు. యువత కోసం జాబ్ మేళా లు నిర్వహించడం, క్రీడా స్ఫూర్తిని నింపేందుకు క్రికెట్ టోర్నమెంట్ లు, వివాహ కానుకలు, పండుగ సందర్భాలలో కానుకలు, ఆరోగ్య పరి రక్షణకు హెల్త్ క్యాంప్ లు నిర్వహించడాన్ని ప్రస్తావించారు. నా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో తరిస్తానని మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును వారు ఆస్వా దించారు. రామిరెడ్డి పల్లి పంచాయతీలో రూ.5.12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టగా, 240 పనులు చేపట్టారు. సంక్షేమ పథకాలు రూ. 20.31 కోట్లు పంపిణీ చేశారు. ఒక్క పెన్షన్ కానుక కింద 539 మం దికి రూ.5.99 కోట్లు అందజేశారు. ఆసరా పథకం కింద రూ.2.44 కోట్లు పంపిణీ చేశారు. నరసింగాపురం పంచాయతీలో రూ.4.70 కోట్లతో అభివృద్ధి పనులు, రూ.20 కోట్ల సంక్షేమ నిధులు ప్రత్యక్షంగా, పరోక్షంగా పంపిణీ చేశారు. మిట్ట పాలెం పంచాయతీలో రూ.4.27 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టగా, రూ. 17.47 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శానంబట్ల పంచాయతీలో రూ.8.71 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. సంక్షేమ పథకాల ద్వారా రూ.18.40 కోట్లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ యుగంధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ కొటాల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ బోస్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ మస్తాన్, దేవారెడ్డి, కుప్పి రెడ్డి భాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు బహిరంగ సభను విజయ వంతం చేయండి

### - పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కె. మురళీ మోహన్

**ఐరాల, మేజర్‌న్యూస్:** చిత్తూరు పార్లమెంటు కేంద్రంగా గంగాధరనెల్లూరు వేదికగా జరుగుతున్న రా...కదలి రా భారీ బహిరంగ సభకు పూతలపట్టు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, తెలుగుదేశం పార్టీ జెండా చేత పట్టి లిరా..కదలి రాలి భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం కదలి రావాలని ప్రతి ఒక్కరిని పేరు పేరునా విజ్ఞప్తి చేశారు.. పూతలపట్టు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఆహ్వానం పలుకుతున్నాను అన్నారు. తెలుగుదేశం పార్టీ సభను విజయవంతం చేయడం మన లక్ష్యం.. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యటనకు ప్రతి ఒక్కరూ హాజరై సంఘీభావం తెలపడం మన ప్రథమ కర్తవ్యంగా భావించి ప్రతి ఒక్కరు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా మీ అందరిని కోరుతున్నట్లు మురళీ మోహన్ తెలిపారు.



## మానసిక వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు డిస్ట్రిక్ మెంటల్ హెల్త్ పోగ్రాం వారిచే వైద్య సదస్సు ఏర్పాటు చేయడమైనదని, ఇందులో భాగంగా మతి మరుపు, తలనొప్పి, నరాల బలహీనత, ఆందోళన, గుండెదడ, కంగారు, మత్తుపదార్థాల అలవాట్లు మానక పోవడం, దురలవాట్లు వంటి జబ్బులకు వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని మండలం లోని ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా.పవన్ కుమార్ తెలియజేశారు.

# మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధి చేస్తా

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మెట్రో నగరాలకు దీటుగా తిరుపతి నగరాన్ని అభివృద్ధి చేస్తానని, అందుకు పక్క ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని, రానున్న ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి కోరారు. నగర పరిధిలోని జీవకోన, ముత్యాలరెడ్డి పల్లె, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం జరిగిన ఆత్మీయ సమావేశాల్లో భూమన అభినయ్ రెడ్డి స్థానికులతో మాట్లాడి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేసారు. గత ప్రభుత్వాలు స్వార్థ రాజకీయాల కోసం తిరుపతి అభివృద్ధిని గాలికొదిలేశాయ, రోడ్లు నిర్మిస్తే రాజకీయంగా నష్టం జరగుతుందనే ఉద్దేశంతో ఎవరూ రోడ్లను నిర్మించే సాహసం చేయలేదని, కానీ స్థానికుడిగా నేను పుట్టిన మన ఊరు అభివృద్ధి చెందాలనే తపనతో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించామని గుర్తు చేశారు. ఇందుకు ప్రజలఅందరి సహకారం కావాలని, గత ఐదేళ్లలో చేసిన సంక్షేమం, అభివృద్ధి చూసి నాకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు. మీరంతా అండగా నిలబడితే తిరుపతిని మరింత అభివృద్ధి చేసి తీరుతానని మాట ఇచ్చారు. కులానికి కాదు అభివృద్ధికి పట్టం కట్టాలని, రానున్న రోజుల్లో జీవకోనని అత్యద్భుతంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జీవకోన రోడ్డును ఎంత విస్తరణ చేయగలిగామని, అలాగే విద్యుత్ దీపాలంకరణతో సుందరీకరించామని, మౌలిక సదుపాయాలు కల్పించి అండగా ఉన్నామని, మీకు ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామనే భరోసా ఇచ్చామని గుర్తు చేసారు. రానున్న రోజుల్లో సత్యనారాయణపురం సర్కిల్ నుంచి బైపాస్ రోడ్డుకి రహదారిని వెడల్పుగా వేసి స్థానిక ప్రజలకి ట్రాఫిక్ నుంచి విముక్తి కల్పిస్తానని హామీ ఇస్తున్నామని తెలిపారు. 5 ఏళ్ల క్రితం మన తిరుపతి ఎలా ఉంది, ఇప్పుడు ఎలా ఉంది అని మీరే చూస్తున్నారని, పక్క జిల్లాల ప్రజలు ఈర్ష్య పడేలా అభివృద్ధిలో నగరాన్ని పరుగులు పెట్టిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు కూడా తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని మాట ఇస్తున్నానని, స్థానికుడిగా మీ సమస్యలు తెలిసిన నాయకుడగిగా రాబోయే ఎన్నికల్లో వైకాపా తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, వారసత్వంగా కాదు నేను చేసిన అభివృద్ధి మీకు కనపడితేనే నాకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ ఆరని సంధ్య, టౌన్ బ్యాంక్ డైరెక్టర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## బిసి సంఘం యువజన నూతన కమిటీ ఎంపిక

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర యువజన విభాగం నూతన కమిటీని ఎంపిక చేసినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కల్లూరు నాగరాజగౌడ్ తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన బీసీ యువజన



విభాగం నూతన కమిటీని ప్రకటించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోనేన శంకరరావు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ సంఘం తిరుపతి నగర యువజన విభాగం అధ్యక్షుడుగా రాళ్ల శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడుగా అలగాని మహేష్ను నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన వారికి నియామక పత్రాలు అందజేశారు. నూతనంగా ఎంపికైన యువజన అధ్యక్ష, ఉపాధ్యక్షులు నిరంతరం బీసీల సంక్షేమం కోసం, బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం యువజన విభాగం నగర అధ్యక్షుడు రాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో యువజన విభాగం బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావుకు, జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్కు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతికుమార్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా శక్తి వంచన లేకుండా కృషి చేయడంతో పాటు సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ అచారి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షుడు వాసుకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మదు మార్గాచారి, మహేష్ పాల్గొన్నారు.

## శివయ్య సేవలో కనక దుర్గమ్మ దేవస్థానం చైర్మన్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసమైన శ్రీకాళహస్తీ శ్వర స్వామి దేవస్థానమునకు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు కర్నాటి రాంబాబు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేశారు. వీరికి దక్షిణం గాలిగోపురం వద్ద శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, స్వాగతం పలికారు. స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేశారు అనంతరం దక్షిణామూర్తి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, దేవస్థానం అధికారులు ఏఈఓ ధనపాల్, వేద పండితులు పాల్గొన్నారు.

## జిల్లా నెహ్రూ యువక కేంద్రాలకు జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుల నామినేట్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ తన ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న జిల్లా నెహ్రూ యువక కేంద్రాలకు జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులను నామినేట్ చేసింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 26 జిల్లాలకు 52 మంది కమిటీ సభ్యులను నియమించింది. చిత్తూరు జిల్లాకు భారతీయ జనతా పార్టీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టి బాబు కొల్లాను జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యులుగా నియమించింది. ఈ సందర్భంగా మీడియాతో చిట్టి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ కార్యదర్శికి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పురందేశ్వరికి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డికి తదితర బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తనము నమ్మి అప్పగించిన బాధ్యతలను నిస్వార్ధంగా నిర్వహిస్తానని తెలిపారు. చిత్తూరు జిల్లా లో అభివృద్ధికి విశేష కృషి చేస్తానని తెలియజేశారు.



మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లా చిట్టిబాబు

## సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రచారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి సూచనలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని తొట్టంబేడు మండలంలో పలు గ్రామాల్లో విస్తృతంగా రాష్ట్ర బీజేపీ కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ కార్యకర్తలతో కలసి ప్రచారం చేపట్టారు. సోమవారం తొట్టంబేడు మండలం చిన్న సింగమాల గ్రామంలో గల శ్రీవీరభద్రేశ్వరస్వామికి పూజలు నిర్వహించి, అనంతరం పొయ్యకొత్తూరు గ్రామం, సింగమాల గ్రామాల్లో పర్యటించి కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి, కేంద్రంలో మరొక్కసారి నరేంద్రమోదీ సర్కారు - ఆంధ్రలో ఒక్కసారి కోసం ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వెయ్యా లని ప్రజలను కోలా ఆనంద్ కోరారు. దేశం కోసం - ఆంధ్ర రాష్ట్ర శ్రేయస్సు కోసం - శ్రీకా ళహస్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ కమలం గుర్తుకు ఓటు వేయా లని ఇంటింటికీ తిరిగి ఓటర్లతో కోలా ఆనంద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో బీజేపీ నాయకుడు కోలా ఆనంద్

# వైసీపీ నుంచి టీడీపీలోకి వలస

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పల్లంపేట టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా చెంచయ్య నాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారి వివరాలు ఇంద్రాపల్లి తోట రామయ్య, ప్రసాద్, వీరాస్వామి, మునయ్య, అంకయ్య, చెంచురత్నం, మునిరత్నం వేలంపాడు నుంచి శ్రవణ్ కుమార్, హరికృష్ణ, శివ, చెంచుకృష్ణ బ్రహ్మనపల్లి, పాపనపల్లిలి నుంచి చలపతి, ఈ చలపతి, శ్రీనివాసులు, రవీంద్ర, చిరంజీవి, పెంచులయ్య, టీ పెంచులయ్య కలవగుంట నుంచి వెంకట సుబ్బయ్య, వెంకటరమణ, మురగయ్య,చంద్రయ్య,



తెలుగుదేశం పార్టీలో చేరుతున్న వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు

పెంచులయ్య, రమణయ్య, వెంకటరత్నం, జయరామయ్య, బాబు, భాస్కర్, పెంచులయ్య కుంటిపూడి నుంచి విజయ్ కుమార్, చెంచయ్య, చెంచురామయ్య, మధు, ఈశ్వరయ్య, మల్లికార్జున, రత్నయ్య, ఉమాపతి, పోలి నుంచి భరత్, గుణశేఖర్, యశ్వంత్, మహేంద్ర, అశోక్, రాజుగుంట నుంచి రమేష్, మన్నవరం నుంచి రామయ్య, పోలయ్య, శంకరయ్య, పెంచులయ్య, బి పెంచులయ్య, వినాయక, చంటి, పంగూరు నుంచి మునిశేఖర్, సుబ్బారామి రెడ్డి, దిలీప్, మునికృష్ణ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, దాము, వెంకటరత్నం, వెంకయ్య, పల్లం నుంచి చిన్నబయ్య, ముని రెడ్డి, వెంకటేశ్వర్రావు, లక్ష్మయ్య, సురేష్,రంగయ్య, వెంకటసుబ్బయ్య, అముదురు నుంచి బండి వెంకటేష్, బండి రమణయ్య, బండి ప్రవీణ్, సత్యనారాయణ, బాలయ్య, సుబ్రహ్మణ్యం, పొట్టయ్య, గురురాజా, కేశవులు, మునిశేఖర్, రాజశేఖర్, సుబ్బయ్య, ఎర్రయ్య, రాజయ్య, రవి, ఎల్లయ్య, సింహాద్రి, ప్రసాద్, బాలాజీ, గురుసాయి, రాఘవేంద్ర, రమేష్, గురు రాజు, వెంకటసుబ్బయ్య, సుబ్బారామయ్య, బాబు, తిరుపాల్, మునంద్ర, మణి, హరికృష్ణ, నాగరాజు, కేశవులు, ప్రవీణ్, మల్లికార్జున్, వెంకటరత్నం, సురేష్, ఏర్పేడు మండలం నుంచి రాజులపల్లెం సర్పంచ్ సుభాష్ చంద్ర, ధనయ్య, సుబ్రహ్మణ్యం, పి సుబ్రహ్మణ్యం, వేమల్లయ్య, పవన్ కుమార్, జగదీష్, ముని శేఖర్, పోలయ్య, సుధాకర్, విజయ్ కుమార్, లక్ష్మయ్య, రమణయ్య, మధు కేశవులు వారి మిత్ర బృందం 500 మంది పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

## వై.యస్సార్ సేవాదళ్ జిల్లా కార్యదర్శిగా హరీష్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని వై.యస్సార్ కాలనీకి చెందిన హరీష్ రాయల్‌ను వై.యస్సార్ సేవా దళ్ జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అధిష్టానం నుండి అందినది. ఈ సందర్భముగా హరీష్ రాయల్ మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి మంత్రి పెదిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, పెద్దిరెడ్డి,ద్వారకానాథ్ రెడ్డి నాకు ఈ పదవిని కట్టబెట్టారని, అలాగే స్థానికంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్, సర్పంచ్ భరత్ వరుణ్,బోయకొండ దేవస్థానం సభ్యులు పవన్ సహాయ సహకారాలు మరువలేనని,నాకు ఇచ్చిన పదవికి అహర్నిశలు శ్రమిస్తూ న్యాయం చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా కళ్యాణ్ భరత్, భరత్‌వరుణ్, పవన్, శివ, గంగాప్రసాద్, శ్రీనివాసులు, మురళీ, హరి తదితరులు పాల్గొన్నారు.

## జాతి సమైక్యతకు ప్రతీక శ్రీరాముడు

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** జాతి సమైక్యతకు ప్రతీక రాముడని ఆర్ఎస్ఎస్ రక్షణ క్షేత్ర సహ ప్రచారక్ భరత్ స్పష్టం చేశారు. సోమవారం జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్సిక మహా సంఘం జాతీయ సంఘటన కార్యదర్శి మహేంద్రకపూర్ పాల్గొని ఏబిఆర్ఎస్ఎం 2024 అకడమిక్ కాలమానపటిక, అయోధ్య లో నిర్మించిన నూతన బాల రాముని మందిరం జాగృతి వారపత్రిక ప్రత్యేక సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న రాష్ట్రీయ స్వయం సేవక సంఘ దక్షిణాది రాష్ట్రాల క్షేత్ర సహ ప్రచారక్ భరత్ జి మాట్లాడుతూ అయోధ్యలో నిర్మించిన దివ్యమైన ,భవ్యమైన బాల రాముని మందిరం భారత దేశ సమైక్యతకు ,సమగ్రతకు, దేశ ఐక్యతకు, కుల, మత, వర్గ ,వర్ణ ,ప్రాంత భేదాలకు అతీతం అని, అయోధ్యలోని బాల రాముని మందిర నిర్మాణం ప్రపంచంలో భారతదేశం కీర్తి ప్రతిష్టలను పెంచిందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలుగా భారత దేశ సంస్కృతి, చరిత్ర, సాంప్రదాయాలను చులకనగా చూస్తున్నటు వంటి కుహనా లౌకిక వాదులకు, భారత వ్యతిరేక విదేశీ శక్తులకు ఒక హెచ్చరిక అని చెప్పారు. అయోధ్యలో రాముమందిరంపై దేశ ప్రజలు చూపించిన ఐక్యత దేశ సమైక్యత, సమగ్రత లకు చిహ్నం అన్నారు. రాబోయే రోజులలో రాముని స్ఫూర్తిగా భారతదేశం ప్రపంచంలో విశ్వ గురువుగా నిలుస్తుందని దీనికోసం దేశంలో ఉన్నటువంటి ప్రజలతో పాటు ప్రపంచంలో ఉన్నటువంటి భారతీయులందరూ కూడా అకుంఠిత దీక్షతో తమ తమ రంగాలలో కష్టపడి పని చేయాలని దీనిలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బుల్లి దాస్, రాష్ట్ర కోశాధికారి ప్రొఫెసర్ ఎం రాజశేఖర్, డాక్టర్ రమేష్, డాక్టర్ పద్మావతి ,డాక్టర్ రంజని, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# వరదయ్యపాలెం తహశీల్దారుగా ఉదయభారతి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** స్థానిక మండల తహశీల్దార్‌గా వై ఉదయభారతి పదవి బాధ్యతలు సోమవారం స్థానిక తహశీసిల్దార్ కార్యాలయంలో చేపట్టారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ మాట్లాడుతూ ఎన్నికల పర్యవేక్షణలో భాగంగా వరదయ్యపాలెంకు బదిలీ జరిగిందన్నారు. ఈ మండలానికి సంబంధించిన రెవిన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా ఎప్పటికప్పుడు ప్రజలకు అందు బాటులో ఉండడం జరుగుతుందని ఆమె తెలిపారు. తహశీల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్ఐ వేణుగోపాల్, మండల సర్వేయర్ వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్, వీఆర్వోలు, సచి వాలయ సర్వేయర్లు, సిబ్బంది, వైసీపీ మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివయాదవ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సామర్ల హరి, గుత్తి త్యాగరాజు, మీడియా ప్రతినిధులు, తదితరులు, నూతన తహశీల్దార్‌కి స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిఆర్ దర ఖాస్తుకు చెందిన ఓ వృద్ధురాలు తనకు భూ సమస్య ఉందని, పరి ష్కారం చూపమని కోరగా, సంబంధిత విఆర్ఓ ద్వారా పరిస్థితిని తెలుసుకుని, ఉన్నత అధికారుల ద్వారా వీలైనంత త్వరగా సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ హామీ ఇచ్చారు.




స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

## స్పందన సమస్యలు సత్వరమే పరిష్కరించండి
### - జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా సచివాలయంలోని స్పందనలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోహన్ అర్జీలు స్వీకరించారు.అర్జీ దారుల సమస్యలను సావధనంగా వింటూ వాటి పరిష్కారం నిమిత్తం చర్యలు చేపట్టాలని అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు,డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్, డిప్యూటీ కలెక్టర్ భవాని, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి ప్రసన్నలతో కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యత
### : తిరుపతి ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి



**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** స్పందనలో ప్రజా సమస్యలకు మొదట ప్రాధాన్యతగా ఇస్తూ, త్వరితిగతిన పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందనలో జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి పాల్గొని ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమనికి జిల్లా నలుమూలల నుండి ప్రజలు నేరుగా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించారు. ఎస్పీ కార్యాలయంలో స్పందనకు సుమారు 53 ఫిర్యాదులు అందాయన్నారు. ఎస్పీ ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. ఎస్పీ కార్యాలయానికి రాలేని వారు మీ పరిధి పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చుఅని, వాటిని కూడా స్పందన ఫిర్యాదుగానే పరిగణిస్తాంమన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. సుదూర ప్రాంతాల నుండి ప్రయాసపడి ఎస్పీ కార్యాలయానికి రాలేని వృద్ధులు, మహిళలు వారి పరిధి పోలీస్ స్టేషన్లో నందు పిర్యాదు చేయవచ్చని, వాటిని కూడా స్పందన ఫిర్యాదు లాగానే పరిగణించడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు లా అండ్ ఆర్డర్, అడ్మిన్ కులశేఖర్, క్రైమ్ విమలా కుమారి పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భరత్ గెలిపించండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీలోని 16 వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ ఆధ్వర్యంలో జగనన్నతో జనం భరత్ అన్నతో మనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి పోయి అక్క చెల్లెమ్మలకు, అవ్వలకు పసుపు కుంకుమతో పాటు చీరలు పంపిణీ చేశారు. కుప్పం ఇంచార్జ్ చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గమ్మ ప్రతి ఇంటికి పోయే రాబోయే ఎన్నికల్లో అందరూ ఓటు రూపంలో తన భర్త ను ఆశీర్వదించాలని కోరారు. అందరితో మమేకంగా చిరునవ్వుతో పలకరించారు.మన నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం అహిర్నిశలు కష్టపడుచున్న ఎమ్మెల్సీ భరత్ ను కుప్పం ప్రజలకు ఎనలేని సేవలు చేస్తూ, ప్రతి గడపను తొక్కి ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడుగా మీకందరికీ అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో అందరూ మీ బిడ్డగా మీ ఇంట్లో ఒక్కడిగా గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా భరత్‌ను, చిత్తూరు జిల్లా ఎంపీగా రెడ్డెప్పని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సయ్యద్ అలీ, రంగన్న, అరవింద్,రాజ్ కుమార్, సోము,మునిరాజ్, మణి, జగన్, ఆంజనేయ స్వామి గుడి చైర్మన్ కుమారేషన్, సచివాలయ కన్వీనర్లు, మంజు, రాజా, గుడి డైరెక్టర్ ఇందు శేఖర్, బ్రాహ్మణుల సంఘ అధ్యక్షులు బాబు స్వామి, బూత్ఏజెంట్లు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఓటు మనందరి ప్రాథమిక హక్కు

**- నారా లోకేష్ ఆదేశాల మేరకు.. ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల ఓటర్లకు చైతన్య సదస్సులు..**
**- ఓటు నమోదు, వినియోగంపై అవగాహన...**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు అందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు అనేది మన ప్రాథమిక హక్కు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనిమిని రవి నాయుడు తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలోని పలుచోట్ల యువ ఓటర్లకు చైతన్య సదస్సులు నిర్వహించే క్రమంలో భాగంగా సోమవారం తిరుపతిలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమాన్ని తెలుగు యువత నాయకులు టిఎన్ఎస్ఎఫ్ నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో సరిచూసుకోవాలని, ఓటు మన జన్మ హక్కు అని కచ్చితంగా ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే మంచి నాయకుడు ఎన్నుకోవాల్సిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందన్నారు ఉద్యోగ ఉపాధి అవకాశాలు నూతన పరిశ్రమలు తీసుకువచ్చే నాయకుడిని మనమంతా ఎన్నుకుందాం అని చెప్పారు. రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టే రాజకీయ నాయకులు స్వస్తిఫలకాలని రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కృషి చేసే నాయకుడిని ముఖ్యమంత్రిగా చేసుకుందామని పేర్కొన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాజధాని అమరావతిగా నిర్మాణ స్వీకారం చుట్టి దేశ చిత్రపటంలో మన రాష్ట్రాన్ని అగ్రగామిగా ఉండాలని చంద్రబాబు పరి తపించారన్నారు. కానీ ప్రస్తుతం జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కొంటుపడిందని సరైన నాయకత్వం లేక రాష్ట్రం అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యువత అంతా ఆలోచించి మంచి చేసే నాయకుడిని ఎందుకుందామని యువ ఓటర్లను కోరారు. అనంతరం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్‌లు మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటుగా నమోదు చేసుకోవాలని, అందుకు తెలుగు యువత సహకరిస్తుందని చెప్పారు. ఓటు అనే ఆయుధంతో మంచి ఎమ్మెల్యేలను ఎన్నుకుంటే మన ప్రాంతం మంచిగా అభివృద్ధి చెందుతుందని మనకోసం మన భవిష్యత్తు కోసం ఆలోచించే నాయకుల్ని ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. వచ్చే ఎన్నికలలో చరిత్రహీనులను అసెంబ్లీకి పంపితే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని మన భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే అవకాశం ఉందన్నారు. అనంతరం పలువురు విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఆర్ పి శ్రీనివాసులు, టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్, టిడిపి మహిళా నేత కుమారమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏడు గంగమ్మ మూలవిరాట్‌కు పంచనామా
### - దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన శ్రీ ఏడు గంగమ్మ దేవాలయము పునర్నిర్మాణం భాగంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం అధికారులు ఏడు గంగమ్మ కమిటీ సభ్యులు రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పట్టణ ప్రముఖులు, మీడియా మిత్రుల సమక్షంలో ఏడు గంగమ్మ మూల విరాట్‌కు పంచనామా కార్యక్రమాలు నిర్వహించారు. దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి వాయు లింగేశ్వర దివ్య క్షేత్రములో అనుబంధ దేవాలయమైన ఏడుగంగమ్మల దేవాలయాన్ని పునర్నిర్మాణ భాగంలో సోమవారం మూలవిరాట్‌కు ఎండోమెంట్ సిబ్బంది,రెవెన్యూ,పోలీసు అధికారులు సమక్షంలో పంచనామా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలియజేశారు. ఈ పంచనామ కార్యక్రమంలో మూల విరాట్ కింద చిన్న బంగారు రేకు, చిన్న వెండిరేకు రాగి యంత్రం, ఐదురూపాయలు ఒక రూపాయి, అర్ధ రూపాయి, నాణ్యాలు మాత్రమే దొరికేయని తెలిపారు. వీటిని అనుబంధ దేవాలయం ఇంచార్జ్ కి అందజేశాం. అదేవిధంగా ఏడు గంగమ్మల మూల విరాట్ ను శ్రీ ముత్యాలమ్మ దేవాలయంలో భద్రపరిచినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యురాలు రమాప్రభ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ డిప్యూటీ ఈవో వెంకట్ సుబ్బయ్య, ఏఈఓ సతీష్ మాలిక్, ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రసాద్, స్థపతి కుమార్, అనుబంధ దేవాలయం ఇంచార్జ్ లక్ష్మయ్య, కాంట్రాక్టర్ భాస్కర్ ముదిరాజ్, ఏడు గంగమ్మ కమిటీ సభ్యులు అంజూరు బాలసుబ్రమణ్యం, స్వర్ణ మూర్తి రెవెన్యూ సిబ్బంది, పోలీసు అధికారులు, పట్టణ ప్రముఖులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఏడు గంగమ్మల మూలవిరాట్ విగ్రహాన్ని పరిశీలిస్తున్న దేవస్థానం చైర్మన్

### హైందవ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని
## పరిరక్షించాడానికే ధార్మిక సదస్సు

**(మొదటి పేజీ తరుయిభాగం)** గతంలో తిరుమల వేదికగా సాగిన ధార్మిక సదస్సులో స్వామీజీలు ఇచ్చిన సూచనల ఎన్నో అమలు చేశామని తెలిపారు. వారు ఇచ్చిన సూచనల మేరకే ఎన్నో ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకున్నామని గుర్తు చేశారు. అందులో ప్రథమైన నిర్ణయమే దళిత గోవిందం, గిరిజన గోవిందం, కళ్యాణోత్సవాల నిర్వహణ అని తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన వేద సదస్సులో కొన్ని ముఖ్యమైన తీర్మాణాలు చేశామన్నారు. అన్యమతస్తులు ఎవరైనా హిందూమతంలోకి రావాలనుకుంటే తిరుమల వేధిక చేస్తామని స్పష్టం చేశారు. హిందూ మతం స్వీకరించిన వారికి స్వామి వారి దర్శనం కల్పిస్తామన్నారు. ఇక తిరుపతిని ఆద్యాత్మికంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శిధిలావస్థలో ఉన్న పురాతన దేవాలయాలను పునరుద్దరణ, ఆలయాలు లేని చోట ఆలయ నిర్మాణం చేపడతామని అన్నారు. గో సంరక్షణ అత్యంత ఆవిష్యకత ఉందని తెలిపారు. వేద శాస్త్రాల పరిరక్షణ అవసరం ఉందన్నారు. నశించి పోతున్న మానవీయ విలువలను పరిరక్షణకు సమాజంలో మార్పుకు శ్రీకారమన్నారు. ధార్మిక సంస్థలన్నిటినీ ఒక తాటిపైకి తెచ్చి, టిటిడి ప్రధాన భూమిక పోషించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.





## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సోమవారం ఉదయం పాండిచ్చేరి మంత్రి లక్ష్మీనారాయన్ , హీరోయిన్ నంధిత శ్వేతా, నటి కరాటే కళ్యాణి, తెలంగాణ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే అప్పలనాయుడులు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకమునుపు ఆలయం మహా ద్వారం వద్దకు చేరుకున్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణ రావుకు ఆలయ అధికారులు., ఆలయ అర్చకులు ఇస్థికాఫల్ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.

## ఆసుపత్రిలో పెన్షన్ పంపిణీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ బుటకపల్లికి చెందిన శ్రీనివాసులు రెడ్డి గత పదిహేను రోజులుగా వై.యస్సార్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో అతను పించను తీసుకోక పోతే వెనక్కు వెళ్తుం దని భావించిన సి.13 వాలంటీర్ గిత్తిరి రాందాస్ తిరుపతికి వెళ్ళి శ్రీనివాసులు రెడ్డికి పించను పంపిణీ చేశాడు. శ్రీనివాసుల రెడ్డి వాలంటీర్ గిత్తిరి రాం దాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్బీకే నెల్లూరు బాదం ఖీర్ సెంటర్ ప్రారంభం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రామచంద్ర పుష్కరిణికి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్బీకే నెల్లూరు బాదం ఖీర్ సెంటర్‌ను సోమవారం మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సెంటర్ ప్రతినిధులు మురళీధర్, పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సుమారు 65 ఏళ్ల చరిత్ర కలిగి నెల్లూరులో ప్రత్యేకతతో ప్రజాదరణ పొందుతున్న ఎన్బీకే బాదం ఖీర్ ను తిరుపతి ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో ఈ బాదం ఖీర్ సెంటర్ ను ప్రారంభించామని తెలిపారు. తమ సెంటర్లో స్పెషల్ రుచికరమైన బాదం ఖీర్, స్పెషల్ మజ్జి సరసమైన ధరల్లో లభిస్తుందని తెలిపారు.

## ఎస్ఆర్ మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఆల్ఫ్రెడ్

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం నూతన తాసిల్దారుగా ఆల్ఫ్రెడ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈయన కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండలం నుండి ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మండలంలో రెవెన్యూ సమస్యలను



పరిష్కరిస్తానని అన్నారు. మండలంలో పనిచేస్తున్న విఆర్వోలు ,సర్వేర్లు ,సంబంధిత అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ లోకనాథం పిళ్లై, కంప్యూటర్ ఆపరేటింగ్ అజిత్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 14న పిల్లలకు ఉచిత అక్షరాభ్యాసం

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ బ్రాహ్మణ సేవా సంఘం, చిగోరా ఆధ్యాత్మిక సేవా కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో వసంత పంచమిని పురస్కరించుకొని ఈనెల 14న రాముల వారి దక్షిణ మాడ వీధిలోని చిగోరా ఆధ్యాత్మిక కేంద్రంలో పిల్లలకు ఉచిత అక్షరాభ్యాన కార్యక్రమం చేపడుతున్నట్లు నిర్వాహకులు చిత్రపు హనుమంతరావు, సీఆర్కె శేషగిరిరావు తెలిపారు. సోమవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించి ప్రసంగించారు. తమ సంస్థల ఆధ్వర్యంలో గత 24 ఏళ్లుగా ప్రతి ఏటా వసంత పంచమి నాడు పిల్లలకు ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా చేపట్టే అక్షరాభ్యాస కార్యక్రమానికి విచ్చేసే వంద మంది పిల్లలకు బాసర నుంచి ప్రత్యేకంగా తెప్పించిన పలకలతో అక్షరాభ్యానం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈమేరకు ఉదయం 8.30 గంటలకు గణపతి పూజ, సరస్వతీ హెూమం చేపట్టి అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం చేస్తామని తెలిపారు. అలాగే పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు కూడా బాసరలో శ్రీసరస్వతీ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తెప్పించే కంకణాలను అందించి వారి విద్యాభివృద్ధికి, విజయానికి శ్రీసరస్వతీ



అమ్మవారి కృపాకటాక్షాలు అందించనున్నట్లు తెలిపారు. ఇందులో కులమతాలకు అతీతంగా అందరూ పాల్గొనవచ్చని తెలిపారు. ఇందులో పాల్గొన దలచిన వారు ఈనెల 18వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 9985532447. 6901192026, 9440271154లను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశంలో పద్మావతి, సుబ్బారావు, రామకృష్ణ, కామేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి నేత మేళాగారం సుబ్రమణ్యం రెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజక వర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ నేతృ త్వంలో జిల్లా సెక్రటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమ ణ్యం రెడ్డిని నియోజకవర్గ పార్టీ నాయకులు కలసి ఆయనకు పుట్టిన రోజు సందర్భంగా ఘనంగా సన్మానించి మేళాగారం సుబ్రమణ్యం రెడ్డికి పలువురు ప్రముఖులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. తొట్టంబేడు మండలం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా చిన్న సింగమాల శ్రీ వీరభద్రస్వామివారి గుడి ఆవరణలో సుబ్రమణ్యం రెడ్డికి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం తీర్థప్రసాదాలు, శేషావస్త్రం మరియు గజపూలమాలతో సన్మానించి, కేక్ కటింగు చేయించి పలువురు నేతలు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శులు కోనేటి అయ్యప్ప, కందాటి మునిరాజ, లింగాబత్తిన గోపాల్, కన్నా వెంకటేశ్వర్లు, చొక్కాని గోపాల్, పెద్దపాలెం రవి అచ్చారి, కందాటి సుబ్బరామిరెడ్డి, సజ్జా హరీష్, తానికొండ్ల భరత్ నాయుడు, పుచ్చకాయల రమేష్ యాదవ్, కాశీ రాజనేల,



చిత్తికాటు బాలాజీ, కల్లిపూడి వాసు, నాని, షేక్ అబ్దుల్లా, నరేష్, పోలూరు మధు రెడ్డి, శివనాధ పాలెం కుమార్, టి. గీతమ్మ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఎంపీడీవోకు ఘన సన్మానం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** అవార్డు గ్రహీత శ్రీకాళహస్తి ఎంపీడీవో రఫీ ఖాన్‌కి ఘనంగా దృశ్యాలతో సన్మానం నిర్వహించారు, ఈ సందర్భంగా బియ్యపు గోవింద్ రెడ్డి, శ్రీకాళహస్తి మండలాధ్యక్షుడు వయ్యాల కృష్ణారెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి సచివాలయ కన్వీనర్ మామిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు. మధుమోహన్ రెడ్డి. పనబాక వెంకటేశ్వరరావు. అంకయ్య, మురళి, పసల కృష్ణయ్య, హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.





## రొంపిచెర్ల తహసీల్దార్‌గా షేక్ మొహిద్దిన్

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** రొంపిచెర్ల తహసీల్దార్‌గా షేక్ మొహిద్దిన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మునుపు ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ అమర్ నాథ్‌ను వైఎస్సార్ కడప జిల్లా వెల్లురు మండలానికి బదిలీ చేశారు. అలాగే నంద్యాల జిల్లా సిరివెళ్ళ మండలంలో తహసీల్దార్‌గా పని చేస్తున్న షేక్ మొహిద్దిన్ బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో భాగంగా బదిలీపై రావడం జరిగిందన్నారు. ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. మండలంలో 22398 మంది ఓటర్లు వున్నారని అన్నారు. మండలంలో 27 పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేశామని అన్నారు.

## ఎరుకల. యానాది. నక్కల. కులస్తులకు భూ పంపిణీ చేయాలి



**తిరుపతి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా మండల దక్కిలి మండలం ఎక్స్ రోడ్డు మోపూరు సెంటర్లో ఉన్న ఎరుకల .యానాది నక్కల. కులస్తులకు మోపూరు గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 1 లో .1287.11 సెంట్లు పశువుల మేత పోరంబోకు భూమి పై గత 40 సంవత్సరాల నుండి వారి తాతల తరాల నుండి హక్కు కల్పించాలని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులకు విన్నవించుకోవడం జరిగింది .కానీ సంబంధిత అధికారులు మా గోడు పట్టించుకోవడం లేదని ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూమి అంటూ రెవెన్యూ అధికారులు మాకు సంబంధం లేదంటూ కాలయాపన చేస్తూ మాకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ కి ఏపీ ప్రజాసంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గద్దల మునెయ్య ఆధ్వర్యములో వినతి పత్రం ఇవ్వడం జరిగినది .దీనిపైన జిల్లా కలెక్టర్ స్పందించి తొందర్లో రెవిన్యూ. ఫారెస్ట్ అధికారులతో సంప్రదించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు శ్రీరామ్ చిరంజీవి. నల్లగొండ వెంకటాద్రి. కిల్లా పెంచలయ్య నగిరిపాటి సుబ్రహ్మణ్యం. శ్రీరామ్ చెంగయ్య . రానా గీత. డబ్బా రాధా. తదితరులు పాల్గొన్నారు.

# రా కదిలి రా సభను విజయవంతం చేయండి

## శ్రీవారి దర్శనంలో అన్యమతస్తులకు ప్రాధాన్యం ఎందుకు...?
## తిరుపతి సీటు పవన్ కళ్యాణ్ కి ఇస్తే... టిడిపి జనసేన కూటమి సైనికుల పనిచేస్తాం
## నూటికి నూరు శాతం టిడిపి తరపున నేనే ఎమ్మెల్యే అభ్యర్థి... మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ



**తిరుపతి సిటీ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన రా కదిలి రా కార్యక్రమానికి అన్ని జిల్లాలలో తెలుగు తమ్ముళ్ల మహిళా నేతలు కార్యకర్తల నుంచి విశేష స్పందన లభిస్తుంది. దీనిలో భాగంగా మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మంగళవారం జీడి నెల్లూరులో రా కదిలి రా సభ జరగనుంది. ఈ సభను జయప్రదం చేయాలని కోరుతూ తిరుపతి టిడిపిమాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుగుణమ్మ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో మంగళవారం జరిగే చంద్రబాబు నాయుడు రా కదిలి రా సభకు తిరుపతి నియోజకవర్గ పరిధిలోని రాష్ట్ర జిల్లా నియోజకవర్గ టిడిపి నేతలు మహిళా నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు డిప్యూటీ మేయర్ వైసిపి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భువన అభినయ రెడ్డి ఈవో ధర్మారెడ్డి లపై ఫైర్ అయ్యారు. ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి తన కుమారుడిని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకునేందుకు అనేకమార్గాలుగా ఎంచుకోవడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా తిరుమల రాజకీయ కేంద్రంగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొండపై విమానాలు డ్రోన్లు తిరుగుతున్న ఎవరు పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. అన్యమతస్తులకు శ్రీవారి దర్శనంలో ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పడం బాధాకరమన్నారు. నగర అభివృద్ధిలో భాగంగా మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్ ప్రస్తుతం ఎస్విఐ స్కూల్ గ్రౌండ్ను వ్యాపార కేంద్రాలుగా మార్చడం బాధాకరమన్నారు. తిరుమల వెంకటేశ్వర స్వామిని నల్లరాయి అని అన్న భూమన కరుణాకర్ రెడ్డి రెండు పర్యాయాలు టిటిడి చైర్మన్ గా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పదవి ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించారు. రానున్న ఎన్నికల్లో జనసేన పార్టీ తరపునపవన్ కళ్యాణ్ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడితే టిడిపి జనసేన కూటమి సైనికుల్లా పని చేస్తామన్నారు. అయితే టిడిపి కి సీటు కేటాయిస్తే తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి నేనే అని కళాకండిగా స్పష్టం చేశారు. భక్తులు వేసే బంగారును వేరే ప్రాంతాలకు తరలించి లక్ష్మీకాసులు మంగళ సూత్రాలను తయారు చేయడం వెనుక ఉన్న రహస్యాన్ని చెప్పాలన్నారు. తన భర్త రాజకీయ నుండి నేటి వరకు ప్రజల కోసమే పనిచేస్తున్నామని తెలియజేశారు. 2024 లో జరిగే ఎన్నికల్లో ధర్మ యుద్ధం చేయాలని అధర్మంగా ఎన్నికల్లో గెలవాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట పుష్పావతి యాదవ్ అలాగే రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు ఊట్ల సురేందర్ నాయుడు మాజీ నగర్ అధ్యక్షులు దంపూరి భాస్కర్ యాదవ్ అలాగే మాజీ నగర అధ్యక్షులు ఆర్ సి మునికృష్ణ టిడిపి నేత మునిశేఖర్ మరో నేత సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.